RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 284 పేజీలు : 8 వెల: రూ : 2 ఆదివారం, 3 - మార్చి 2024

# గుడ్‌న్యూస్.! పేదలకు 'ఇందిరమ్మ ఇళ్లు'..



## మరో పథకానికి కాంగ్రెస్ సర్కార్ శ్రీకారం..

వాస్తవ తెలంగాణ న్యూస్ : ఈ నెల 11న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని అన్నారు.శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన మార్గదర్శకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అందుకు అనుగుణంగా విధి విధానాలను తయారు చేయాలని చెప్పారు. ప్రజా పాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా ప్రాధాన్యమివ్వాలని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ ఇళ్ల నిర్మాణంలో చేసిన తప్పులు జరగకుండా, అసలైన అర్హులకు లబ్ధి జరిగేలా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయాలని సూచనప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. దశల వారీగా గూడు లేని నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని సీఎం తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి స్థలం ఉన్నవారికి అదే స్థలంలో కొత్త ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. ఏయే దశల్లో ఈ నిధులను విడుదల చేయాలనే నిబంధనలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు అందాల్సిన నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పారు.సొంత జాగాలో ఇల్లు కట్టుకునేవారికి ఉపయోగపడేలా వివిధ రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను తయారు చేయించాలని సీఎం సూచించారు. లబ్ధిదారులు సొంత ఇల్లు తనకు అనుగుణంగా నిర్మాణం చేపట్టినప్పటికీ తప్పనిసరిగా ఒక వంటగది, టాయిలెట్ ఉండేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణాలను పర్యవేక్షించే బాధ్యతలను వివిధ శాఖల్లో ఉన్న ఇంజనీరింగ్ విభాగాలకు అప్పగించాలని సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్ల అధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగాలకు ఈ బాధ్యతలను ఇవ్వాలని

## రైల్వేలో ప్రయాణికులకు 55శాతం డిస్కౌంట్ ఇస్తున్నాం : కేంద్రమంత్రి అశ్విని వైష్ణశ



రాబోయే సంవత్సరాల్లో భారత్‌లో వెయ్యి నయా జనరేషన్ అమృత్ భారత్ రైళ్లను తయారు చేయనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం ప్రకటించారు. గంటకు 250 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే రైలు తయారీ పనులు కొనసాగుతున్నాయన్నారు. వందేభారత్ రైళ్ల ఎగుమతిపై రైల్వేశాఖ ఇప్పటికే కసరత్తు ప్రారంభించిందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో గత పదేళ్లలో రైల్వేలో చేసిన అభివృద్ధి పనులపై అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన చీనాబ్ వంతెన, కోల్‌కతా మెట్రో కోసం అండర్ వాటర్ టన్నెల్‌ను నిర్మించామన్నారు. రైల్వేరంగంలో అనేక సాంకేతిక అభివృద్ధి జరిగిందన్న ఆయన.. రైల్వేకు పెద్ద సామాజిక బాధ్యత ఉందన్నారు.ఏటా 700 కోట్ల మంది ప్రయాణిలకు గమ్యస్థానాలకు చేరుస్తున్నామన్నారు. ఒక్కో వ్యక్తిని తీసుకువెళ్లేందుకు రూ.100 ఖర్చుయితే.. రూ.45 మాత్రమే వసూలు చేస్తున్నట్లు తెలిపారు. రైల్వేలో ప్రయాణించే ప్రతి వ్యక్తి సగటున 55శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నట్లు చెప్పారు. తాము అమృత్ భారత్ రైలును రూపొందించామన్న ఆయన.. ఇది ప్రపంచస్థాయి సౌకర్యాలున్న రైలని తెలిపారు. కేవలం రూ.454తోనే వెయ్యి కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చన్నారు. మార్చి 6న కోల్‌కతాలో నిర్మించిన భారతదేశ తొలి అండర్ రివర్ టన్నెల్‌ను మోదీ ప్రారంభిస్తారన్నారు. కోల్‌కతా మెట్రో పనులు 1970లో ప్రారంభం కాగా.. గత పదేళ్లలోనే పురోగతి సాధించినట్లు తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారనున్న దేశానికి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రధాని మోదీ ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు.

## మళ్లీ వారణాసి నుంచి ప్రధాని నరేంద్ర మోదీ పోటీ..



రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే పోటీ ప్రకటించారు. ఎన్నికల కోసం 195 మంది అభ్యర్థులతో పార్టీ తన తొలి జాబితాను ప్రకటించింది. ఇందులో 34 మంది మంత్రులు ఉన్నారు. ప్రధాని మోదీ వారణాసి నుంచి పోటీ చేయడం ఇది మూడోసారి. 2014లో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించి, 2019లో సమాజ్‌వాదీ పార్టీకి చెందిన షాలినీ యాదవ్‌పై విజయం సాధించారు. అభ్యర్థులను ఖరారు చేసేందుకు ఈ వారం ప్రారంభంలో ప్రధాని మోదీ తన నివాసంలో సమావేశం నిర్వహించింది. ఈ క్రమంలోనే బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే వెల్లడించారు.

## ఏపీలో ఓటర్లకు వీటి పంపిణీకి తొలి ప్రాధాన్యం..

## ఈసీ కీలక ఆదేశాలు




ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరిగే శాసనసభ, లోక్ సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేలా ఎన్నికల కమిషన్ జాగ్రత్తలు తీసుకుంటుంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ఎప్పటికప్పుడు జిల్లాల ఎన్నికల అధికారులతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్షిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఆయా కేంద్రాల్లో వసతుల కల్పన, భద్రత ఏర్పాట్లపై కీలక ఆదేశాలు జారీ చేస్తున్నారు. మరోసారి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో సీఈఓ మీనా అదనపు సీఈవోలు కోటేశ్వరరావు, హరేందిర ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులను పూర్తి స్థాయిలో భాగస్వామ్యులను చేసేందుకు అవసరమైన వర్క్ షాప్‌లను ఈ నెల 10 లోగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో ఎటు వంటి ఆరోపణలకు తావు లేకుండా ఎంతో పారదర్శకంగా నిర్వహించేందుకు వీరి సహకారం, భాగస్వామ్యం ఎంతో అవసరమని.. ఎన్నికల షెడ్యూలు ఖరారు కాకముందే, ఈ వర్క్ షాపులను నిర్వహించాలన్నారు. ఓటర్ల జాబితా, కొత్తగా ఓట్ల నమోదు, జాబితాలో మార్పులు చేర్పులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రణ పూర్తి అయిన వెంటనే జిల్లా ఎన్నికల అధికారులకు అందుతున్నాయని.. అయితే వీటి పంపిణీకి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. దీనికోసం ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పెండింగ్ ఫార్ములను పరిష్కరించడములో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పని సరిగా పాటించాలని, అందుకు తగ్గట్టుగా రికార్డులను నిర్వహించని ఈఆర్‌ఓలపై చర్యలు తీసుకుంటామని మీనా చెప్పారు. ఈఆర్‌ఓలు సరిగా రికార్డులు నిర్వహిస్తున్నారా? లేదా? అనే విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారులు ర్యాండమ్‌గా చెక్ చేస్తూ వుండాలన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పోలింగ్ కేంద్రాల గుర్తింపు.. ఆయా కేంద్రాల్లో ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి. గత ఎన్నికల్లో జరిగిన పోలింగ్ ఆధారంగా సమస్యాత్మక కేంద్రాలను గుర్తించారు. ఆయా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారులు తప్పని సరిగా సందర్శిస్తూ ఉండాలని.. స్థానికులతో తరచుగా సమావేశాలు నిర్వహిస్తూ వారిలో ఎన్నికల ప్రక్రియపై సరైన విశ్వాసాన్ని నెలకొల్పాలన్నారు. మీడియా సెల్, సోషల్ మీడియా సెల్, కంట్రోల్ రూమ్‌లను సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేకించి సోషల్ మీడియా సెల్‌లో నోడల్ అధికారి నియామకంతో పరిమితం కాకుండా సోషల్ మీడియా నిర్వహణపై నిపుణులైన వారిని కనీసం ముగ్గురుని నియమించి, పలు రకాలైన సోషల్ మీడియా ప్లాట్ ఫాంలను నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రత్యేకంగా స్టాండర్డు ఆపరేషన్ ప్రొసీజర్‌ను రూపొందించుకుని కంట్రోల్ రూమ్‌ను నిర్వహించాలన్నారు. కంప్లైంట్ మేనేజ్మెంట్, రిపోర్టు మేనేజ్మెంట్, పోల్ డే మేనేజ్మెంట్ అప్లికేషన్లను రూపొందించడం జరిగిందని, వాటిని సక్రమంగా వినియోగించుకునేందుకు ఎన్నికల అధికారులు అందరూ సరైన అవగాహన పెంచుకోవాలన్నారు సీఈవో మీనా.. అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఎన్నికలను నిర్వహించే విధంగా అప్డేటెడ్ జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళికలు రూపొందించి ఈ నెల 10 వ తేదీలోపు తనకు అందజేయాలన్నారు. అదే విధంగా ఫిర్యాదులు, ప్రతికూల వార్తల పరిష్కారం, పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతుల కల్పన వంటి అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.

## హైలైట్స్

### రాష్ట్రంలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు



హైదరాబాద్ : రోజు-రోజుకు ఎండ తీవ్రవ-వుతున్న నేపథ్యంలో ఒంటిపూట బడులను నడపాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది. ఈ నెల 15 నుంచి రాష్ట్రంలోని బడులను ఒంటిపూట మాత్రమే నిర్వహిస్తారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులను నిర్వహిస్తారు.

### బీజేపీ లోక్ సభ అభ్యర్థుల తొలిజాబితా విడుదల



దేశ వ్యాప్తంగా బీజేపీ లోక్ సభ అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేసింది. ఢిల్లీ కేంద్ర కార్యాలయంలో బీజేపీ జనరల్ సెక్రటరీ వినోద్ తావడే 195 మందితో ఫస్ట్ లిస్ట్ విడుదల చేశారు. అందులో తెలంగాణలోని మొత్తం 17 లోక్ సభ స్థానాలకుగాను 9 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. బీజేపీ ఎలాగైనా తెలంగాణలో రెండంకెల స్థానాల్లో విజయం సాధించాలని తీవ్ర కసరత్తు చేస్తోంది. అందులో భాగంగానే విజయ సంకల్ప యాత్రలు పేరుతో నియోజకవర్గాల వారిగా పర్యటనలు చేస్తోంది. మోదీ, అమిత్ షా వంటి అగ్రనేతలు తరచుగా ఈ రాష్ట్రంలో సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు.తెలంగాణలో సిట్టింగ్ ఎంపీలలో ముగ్గురికి అవకాశం లభించింది. అంతే కాకుండా ఈసారి కొత్త వారికి కూడా ఇందులో చోటు కల్పించారు. ప్రముఖ హిందూ వేత్త, గో సంరక్షకులు, విరించి హాస్పిటల్ అధినేత్రి మాధవి లతకు అవకాశం కల్పించారు. అలాగే ఈ జాబితాలో భరత్ పేరు కొత్తగా వినిపిస్తోంది. ఈయన బీఆర్ఎస్ పార్టీ ఎంపీ పోతుగంటి రాములు కుమారుడు. ఈ మధ్యనే పోతుగంటి రాములు బీఆర్ఎస్ ను వీడి బీజేపీలో చేరారు. బీజేపీలో చేరే సమయంలోనే జెడ్పీటీసీగా ఉన్న రాములు కుమారుడు భరత్ కు ఎంపీ టికెట్ ఇస్తామన్న హామీతోనే బీజేపీలో చేరినట్లు చర్చ జరుగుతోంది. ఇక మిగిలిన నేతలందరూ రాజకీయంగా ఏదో పార్టీలో పనిచేసిన వారే.

### ఘనంగా ఎంఐఎం యూనివర్సిటీ సెలబ్రేషన్



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి వీరేందర్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఎంఐఎం పార్టీ 66 సంవత్సరాలు యూనివర్స రీ సెలబ్రేషన్ ఘనంగా జరిగింది ఎంఐఎం పార్టీ అధ్యక్షులు పాషాద్వారంలో ఈ కార్యక్రమం జరిగింది ఎంఐఎం కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

### జీరో బిల్లును పంపిణీ చేస్తున్న విద్యుత్ అదికారులు



వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్, మా-సాయిపేట మండలంలోని స్టేషన్ మాసాయిపేట గ్రామలలో శనివారం రోజున అమలైంది అని విద్యుత్ అధికారి ఏఈ మనోహర్ తెలిపారు,200 యూనిట్ల లోపు కరెంట్ బిల్లు ఉంటే కట్టనవసరం లేదని ఏఈ మనోహర్ తెలిపారు, ఏఈ మనోహర్, లైన్ మెన్ రాజయ్య తో కలిసి గృహజ్యోతి రీడింగ్ నమోదు చేశారు, విద్యుత్ బిల్లులను వినియోగదారులకు అందజేశారు

# విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హై స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్





రామంతపూర్, మార్చి 2 ( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ లోని వెంకటరెడ్డి నగర్ లో గల విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హై స్కూల్ లో భారతదేశం యొక్క, సంపన్నమైన పాక వారసత్వం మరియు విభిన్న సంస్కృతి, సంప్రదాయాల ఉత్సవం, విభిన్న రుచుల యొక్క సంతోషకరమైన, కలయిక గల ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములకొండ సోమశేఖర్, పాఠశాల ప్రిన్సిపల్ వేములకొండ రేణుక, తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ పాఠశాల ల యాజమాన్యాల సంఘం నాయకులు పి.వి. రామనర్సయ్య, సూరం రామ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శీలం సోమశేఖర్, జ్యోతి ప్రజ్వలన చేసి, వివిధ రకాల తినుబండారాల స్టాళ్లను ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ వేములకొండ సోమశేఖర్ మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్ అనేది ఒక పండుగ, ఇది ఆహారాన్ని కలిగి ఉంటుంది. ఈ రుచికరమైన వంటలను తయారు చేయడానికి ఇంటిలోని వారందరూ, ఒకరికొకరు సహాయం చేసుకుని మరియు పిల్లలు వారి కుటుంబ సభ్యులతో, అమ్మానాన్న ,తాత అమ్మమ్మ, బంధువులతో కలుస్తూ వంటలు తయారు చేసుకోవడం జరుగుతుంది. తద్వారా ఒకరిపై ఒకరికి, ప్రేమ, ఆప్యాయత, అనుబంధం పెరుగుతుందని తెలియజేశారు. భారతదేశంలోని వివిధ రకాల పండుగల సందర్భంగా అనేక రాష్ట్రాల ప్రజలు తయారు చేసే ట టువంటి రకరకాల వంటలు, పిండి పదార్థాలు, వివిధ రకాల స్వీట్లు, టిఫిన్స్, వివిధ రకాల స్నాక్స్ ,ముఖ్యంగా వంటలకు ప్రసిద్ధి చెందినటువంటి ఆంధ్ర వంటకాలు, తెలంగాణ బిర్యానీలు, ఉత్తర భారతదేశం వారు తీసుకునే ఆహార పదార్థాలు, మరియు దక్షిణ భారతీయులు తీసుకునేటువంటి, ఆహార పదార్థాలు, స్ట్రీట్ ఫుడ్స్,



చైనీస్ ఫుడ్ ,వివిధ రకాల ఫ్రూట్స్ సలాడ్స్, జూసెస్, వివిధ రకాల జావాలు ,రకరకాల వంటలు, స్వీట్లు, టిఫిన్స్, మురుకులు, వెజిటబుల్స్ సలాడ్స్, ఫ్రూట్ సలాడ్స్, ఐస్ క్రీమ్స్, పానీ పూరి, బట్టర్ మిల్క్, అనేక రకాల తిను బండారాలను ఈ ప్రదర్శనలో ఉంచడం జరిగినది. ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తల్లిదండ్రులు మరియు విద్యార్థులు, ఉపాధ్యాయులు అన్ని రకాల తినుబండారాలను కొనుగోలు చేసి, ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఆరగించడం జరిగింది.

# ఉచిత విద్యుత్ పథకం చారిత్రాత్మకం

**-ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, మార్చి 2( వాస్తవ తెలంగాణ ):** రాష్ట్రంలో అర్హులైన వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అనేది చరిత్రలో



నిలిచిపోతుందని వర్గం కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వ ఏర్పడ్డాక అమలు చేస్తుందని తెలిపారు. గృహ జ్యోతి పథకం అమలుతీరును పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ డివిజన్ లోని కుమ్మరి బస్తీలో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో సువర్ణ పాలన అందిస్తున్నారని కొనియాడారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడమే ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి,పాశికంటి నాగరాజు,డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,ఎస్-సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి,మంచాల రఘు,డివిజన్



జనరల్ సెక్రటరీ తుమ్మల దేవి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,పాలడుగు లక్ష్మణ్, హనుమంతు, మంద మురళి కృష్ణ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్



భాస్కర్ రెడ్డి,మాశెట్టి రఘువేంద్ర గుప్తా,ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి,జిత్తు రెడ్డి,రంగుల శేఖర్,నరేష్, బంటి,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





ఉప్పల్, మార్చి 2 ( వాస్తవ తెలంగాణ ): త్వరలో జరగబోయే లోకసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఉప్పల్ సర్కిల్ పరిధి లోని ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం తో పాటు మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడంతో పాటు వారి తల్లిదండ్రులు నిర్భయంగా కుల మతాలకతీతంగా ఓటు హక్కు వినియోగించే విధంగా వారిలో చైతన్యం వచ్చేలా అవసరమైన కార్యక్రమాలు చేపట్టారు. స్వీప్ అధికారులు, ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ అధికారులు సంయుక్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ కార్యక్రమాలు చేపడుతూ పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఓటింగ్ శాతం పెంచాలనే ఉద్దేశంతో డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతిచోటా చైతన్య కార్యక్రమాల ద్వారా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. దీంతోపాటు ఓటు ప్రాముఖ్యత యువతకు వివరిస్తున్నారు. యువత ప్రజాస్వామ్యంలో తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని, మంచి నాయకుడిని ఎన్నుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని వారిలో అవగాహన కల్పిస్తున్నారు. యువత ఎదిగితేనే భవిష్యత్లో దేశం అభివృద్ధి చెందుతుందని, మరింత ప్రయోజనకరంగా మారుతుందని ఓటు విలువ గురించి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపి అధికారి యాదయ్య ప్రాజెక్ట్ ఆఫీసర్ రమాదేవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు డిగ్రీ కళాశాల సిబ్బంది , అధ్యాపక బృందం లతోపాటు మున్సిపల్ స్వీప్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గుర్రపు డెక్కను తొలగిస్తాం

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





చిలుకా నగర్, మార్చి 2 ( వాస్తవ తెలంగాణ ): చిల్కానగర్ డివిజన్ లో ని హైకోర్టు కాలనీ నుండి హెచ్ఎంటి నగర్ వైపు ఉన్న నాచారం చెరువులోని గుర్రపు డెక్కను తొలగించే పనులను శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులతో కలిసి పర్యవేక్షించారు.మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలోని పలు చెరువులలో గుర్రపు డెక్కన్ తొలగించాలని చేసిన ప్రస్తావనకు వెంటనే స్పందిస్తూ జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం అధికారులు యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క తొలగించే పనులను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత తో కలిసి జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం అధికారులకు చెరవులోని గుర్రపు డెక్కన్ తొలగించాలని, డ్రోన్ ద్వారా సమయానుసారం స్ప్రేయింగ్ చేయించి దోమల బెడద నుంచి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం ఏఈ. నరేష్ రెడ్డి, వారి సిబ్బంది, హైకోర్టు కాలనీ అసోసియేషన్ సభ్యులు మధుసూదన్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి,జి ఎస్. కొక్కొండ జగన్,బాణాల నారాయణరెడ్డి, మహమూద్,,ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్,రామానుజన్, ఫార్కక్, ఫోటో బాలు, ఎండి షఫీ, ఎండి. హనీఫ్, ఎండి గౌస్, బాలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించండి

## -సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, మార్చి 2 ( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి నిధులను కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి ని ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల ఇంఛార్జులు మందుముల పరమేశ్వర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు తో కలిసి నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.ఉప్పల్ నియోజకవర్గంలో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సిసి రోడ్లు, డ్రైనేజీ నేటికీ ఉన్నాయన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి ఏమీ జరగ లేదన్నారు. ప్రజల సౌకర్యార్థం కాలనీలలో అభివృద్ధి పనులను చేపట్టడంతోనే సమస్యలు తొలగిపోతాయని కోరారు. ఈ అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించినట్టుగా తెలిపారు.



# సీత రామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా





**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మల్లాపూర్, మార్చి 2( వాస్తవ తెలంగాణ ):**ఓల్డ్ మల్లాపూర్ లో నూతనంగా నిర్మిస్తున్న సీత రామ చంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, అనిత, రాజేశ్వర్, రాజు, సుదర్శన్ , ఉమేష్ బాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త వేసే వారికి పెనాల్టీలు విధించాలి

**-ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి**

**ఉప్పల్, మార్చి 2 (వాస్తవ తెలంగాణ ):**ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో శానిటేషన్ , ఎంటమాలజీ విభాగం, సానిటరీ జవాన్స్, సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్స్ ,శానిటరీ సూపర్వైజర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శానిటేషన్ కు సంబంధించి ఇంటింటి చెత్త తీయుటకు, దుకాణదారులు, ప్రతి ఇంటి వారిని స్వచ్ఛ ఆటో వారికి అనుసంధానం చేసి చెత్తను జిహెచ్ఎంసి ఆటో వారికి మాత్రమే చెత్తను అందజేసే విధంగా అవగాహన కల్పించారు. ప్రతి షాపు యజమాని , చిరు వ్యాపారి డస్ట్ బిన్ తప్పనిసరిగా పెట్టుకునేలా శానిటేషన్ సిబ్బంది , మహిళ గ్రూపు ఆర్పిలు, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది ద్వారా అవగాహన కల్పించాలని, చెత్తను ఆటోకు అందించని వారికి, షాపుల వద్ద బిన్ ఏర్పాటు చేసుకొని దుకాణదారులకు పెనాల్టీ విధించవలసినదిగా చెత్తను రోడ్లపై చెత్త వేసే వారికి పెనాల్టీ విధించాలని అధికారులను ఆదేశించినారు .ఈ



కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, డి ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చందన , సానిటరీ సూపర్వైజర్లు రాజేశ్వర్ రెడ్డి, సుదర్శన్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఫిరోజ్, ఎంటమాలజీ ఏఈ నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ గా బన్నాల గీత ప్రవీణ్

చిలుకానగర్, మార్చి 2 ( వాస్తవ తెలంగాణ ): జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ మెంబర్ గా చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్ డివిజన్ అభివృద్ధి పనుల కోసం నిధులు రాబట్టేందుకు




కృషి చేస్తానని పేర్కొన్నారు. చిల్కానగర్ డివిజన్ లో పెండింగ్ పనులకు అవసరమైన నిధులు వచ్చేలా తనవంతు కృషి చేస్తానని డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు. తాను స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు సంతోషంగా ఉ



ందని చెప్పారు.

# గండిపాలెం గురుకులంలో వైభవంగా సరస్వతి పూజ



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం గ్రామంలోని ఏపీ బాలుర గురుకుల పా-ఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థులు చదువుల తల్లి సరస్వతి దేవి పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో విద్యార్థులు సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ ఏడాది పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ తదితరు పాల్గొన్నారు

# సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ బూతులు పరిశీలన

**పరిశీలిస్తున్న కలెక్టర్ హరి నారాయణ**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లోని శనివారం కలెక్టర్ హరి నారాయణ ఎన్నికల బూతులను పరిశీలించారు 2024 సార్వత్రిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ ప్రక్రియకు ఎంపిక చేసిన రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి గదిని పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ గదులను అధికారులతో కలిసి నిశితంగా పరిశీలించిన కలెక్టర్ ఎన్నికల అధికారులకు శిక్షణ కోసం మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాలలోని గదులను



పరిశీలించిన కలెక్టర్ వీరు వెంట మండల స్థాయి అధికారులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తదితరులు

# ఐ ఎఫ్ పిప్యానల్స్ ఉపయోగిస్తూ బోధన మరియు టోఫిల్ పరీక్షల నిర్వహణ



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉదయగిరి బిసి ఉర్దూ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి వారు 7,8 తరగతుల విద్యార్థుల అభ్యసన,పఠన సామర్థ్య నైపుణ్యాలను పరిశీలిస్తూ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ఉపయోగిస్తూ విద్యార్థులకు బోధన చేయాలని, టోఫెల్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ జవాబు పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని మరియు 8వ తరగతి వారికి ప్రభుత్వ వారు సరఫరా చేసిన ట్యాబ్స్ ప్రతి ఒక్క విద్యార్థి ఉపయోగించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వాలని, లెర్న్ ఎ వర్డ్ ఎ డే క్రమం తప్పకుండా విద్యార్థులకు నేర్పించాలని ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు తెలియజేస్తూ విద్యార్థుల సామర్థ్యాలు బాగున్నవని ఉపాధ్యాయులను అభినందించారు. ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పాఠశాలకు సంబంధించి ఏమైనా అవసరాలు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని తెలియజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అన్ని రికార్డులను తనిఖీ. నిర్వహించారు

# ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని ఏ ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తహసిల్దార్ కె నెహ్రూ బాబు సందర్శించారు పరీక్ష కేంద్రాల వద్ద తీసుకున్న భద్రత చర్యలు సిసి కెమెరాల పనితీరు పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు సూచనలు తెలియజేశారు



# మినీ బైపాస్ లో బ్రాహ్మణ కర్మక్రతువుల భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే అనీల్

నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : నెల్లూరు మినీ బైపాస్ రోడ్డులోని పి.టి. రంగరాజన్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ పక్కన 40 లక్షల రూపాయలతో నిర్మించిన బ్రాహ్మణ కర్మక్రతువుల భవనాన్ని శనివారం నగర ఎమ్మెల్యే అనీల్ కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఆ భవనంలో అవసరమైన ఫ్రీజర్స్, ఇతర వస్తువులను తన సొంత నగదుతో త్వరలోనే సమకూరుస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా అనీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బాలాజీ నగర్, చుట్టుపక్కల ప్రాంతాల్లో వేల మంది పేద, మధ్య తరగతి బ్రాహ్మణులు అద్దె నివాసాల్లో ఉంటున్నారని, ఆయా కుటుంబాల్లో ఎవరైనా కాలం చేస్తే పార్థివ దేహం పెట్టుకునే విషయంలో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయం తన దృష్టికి రాగానే 8 నెలల క్రితం కర్మక్రతువుల భవనానికి శంఖుస్థాపన చేశానని, నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ భవనంలో అవ-




సరమైన అన్నీ వస్తువుల తానే సొంత నగదుతో సమకూరుస్తానని అనీల్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి, లోకిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి తదితరులు

# తెలుగుదేశం పార్టీలో చేరిన వేమిరెడ్డి దంపతులు : ఆహ్వానించిన చంద్రబాబు



నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్, ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనతో పాటూ నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు కూడా టిడిపి కండువా కప్పుకున్నారు. నెల్లూరులోని విపిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యి వేమిరెడ్డి దంపతులకు పసుపు కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. రూప్ కుమార్ యాదవ్ కు కూడా పసుపు కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. వారితో పాటూ పలువురు కూడా టిడిపిలో చేరారు

# వేమిరెడ్డి రాకతో వైసీపి మొత్తం ఖాళీ : చంద్రబాబు

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాకతో నెల్లూరుజిల్లాలో వైసిపి మొత్తం ఖాళీ కాబోతుందని, ఇప్పటికే 90 శాతం ఖాళీ అయిందని, ఎన్నికల నోటిఫికేషన్ రాగానే మిగిలిన 10 శాతం కూడా ఖాళీ అవుతుందని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరులోని విపిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు సమక్షంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో పాటూ ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఇతర నియోజకవర్గాలకు చెందిన వందలాది మంది టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చంద్రబాబు ప్రసంగించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి వ్యక్తులు రాజకీయాలకు గౌరవం తెచ్చే వారని, అందుకే తానే నెల్లూరుకు వచ్చి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించానని చెప్పారు. వేమిరెడ్డి రాకతో వైసీపి ఖాళీ కావడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో సింహపురి రాజకీయం ప్రత్యేకమని, ఇక్కడి నేతలు ఆత్మగౌరవంతో ఉంటారని వెల్లడించారు. అందుకే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లు జగన్ వేధింపులు భరించలేక వైసీపిని వీడారని అన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసిన



జగన్ ను ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. అనుమానమే లేదు%ౄ% వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం %--% జనసేన కూటమి విజయం ఖాయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి అనీల్ కుమార్ యాదవ్ పై చంద్రబాబు సెటైర్లు వేశారు. మొన్నటి వరకూ ఒకాయన ఎగిరెగిరి పడ్డారని, కన్నూమిన్నూ కానరాకుండా వ్యవహరించాడని అనీల్ ను వ్యంగ్యంగా అన్నారు. బదిలీల్లో ఒక్క తన్ను తన్నితే ఎగిరి పల్నాడులో పడ్డాడని, ఆయనకు అక్కడ బుల్లెట్ దిగడం ఖాయమని అక్కడి నుండి చెన్నైకి పారిపోవడం ఖాయమని చంద్రబాబు అన్నారు.

# టిడిపిలో చేరిక దైవ నిర్ణయం : ఎంపిగా గెలిపించాలని కోరిన విపిఆర్

నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీలో చేరాలన్నది దైవ నిర్ణయమని, చంద్రబాబు స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని పనులు చేస్తానని తెలుగుదేశం పార్టీలో చేరిన రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రసంగించారు. ప్రజలకు ఎక్కువగా సేవ చేయాలంటే ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని మిత్రులు కోరగా రాజకీయాల్లోకి ప్రవేశించా%ౄ% ప్రస్తుతం తాను తెలుగుదేశం పార్టీలో చేరాలన్నది దైవ నిర్ణయమని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో టిడిపిలో చేరిన ప్రతీ ఒక్కరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చంద్రబాబు స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే



పనులు చేస్తానని, నెల్లూరు ఎంపిగా పోటీ చేస్తున్నానని, ప్రజలు తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# విజయసాయిరెడ్డికి అభినందనలు తెలిపిన నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి.



నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :నెల్లూరు పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసేందుకు వైఎస్ఆర్సీపీ రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు, నెల్లూరు జిల్లా వాసి వేణంబాక విజయసాయిరెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారు. నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా నియమితులైన రాజ్యసభ సభ్యులు వేణంబాక విజయసాయిరెడ్డిని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ మేరకు శనివారం ఒంగోలు నగరంలో నిర్వహించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 4వ సిద్ధం సభ నిర్వహణ ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర మంత్రులు కాకాని గోవర్ధన్ రెడ్డి, అంబటి రాంబాబు, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి తదితరులతో కలిసి రీజనల్ కో-ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వేణంబాక విజయసాయిరెడ్డిని కలసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు ఎంపీ స్థానం నుండి వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో జిల్లా వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలలో నూతన ఉత్సాహంతో ఫుల్ జోష్ గా మారింది. ఇక ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 2019లో వచ్చిన ఫలితాలే(10 కి 10 సీట్లు వైసీపీ ఖాతాలోకి) 2024 ఎన్నికల్లో కూడా పునరావృతం అవుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రచారం నిర్వహిస్తున్న ఆరోగ్య శాఖ సిబ్బంది

**పల్స్ పోలియోపై విస్తృత ప్రచారం**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఎం శివ కల్పన ఆధ్వర్యంలో శనివారం ఉదయగిరిలో సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి పాత బస్టాండ్ వరకు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలతో పురవీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా పురవీధుల్లో వేయించు అక్క పోలియో చుక్క అనే నినాదాలతో పాత బస్టాండ్ వరకు ర్యాలీ చేయడం జరిగింది ప్రతి గ్రామానికి మైకు ద్వారా పల్స్ పోలియోపై ప్రచారం నిర్వహించడమైనది ఆశా కార్యకర్తలు సిబ్బంది ద్వారా బ్యానర్లు గోడపత్రికలు కూడలి ప్రాంతాలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీసీ బస్టాండ్ లో ప్రదర్శించడం జరిగింది. మండల మొత్తము ఆదివారం పల్స్ పోలియో బూతు కార్యక్రమంలో 206 మంది సిబ్బంది పాల్గొంటారని 52 పల్స్ పోలే బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని ఐదురూట్లుగా విభజించి ఐదు మంది సూపర్వైజర్ లను




నియమించి 3605 చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని లక్ష్యంగా నిర్ణయించామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఉదయగిరిలో భూ హక్కు పత్రాలు పట్టాలు పంపిణీ



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలో పంచాయతీ కార్యాలయం ఆవరణంలో శనివారం అర్హులైన లబ్ధిదారులకు పేదలందరికీ ఇల్లు స్థలాల భూ హక్కుపత్రాలను తాసిల్దార్ కె నెహ్రూ బాబు సర్పంచ్ పావులూరి సా-మ్రాజ్యం ఉప సర్పంచ్ ముత్తుజహుస్సేన్ ఎంపీటీసీ పెద్ద మస్తానీలు అందజేశారు మూడు సచివాలయాల పరిధిలోని 320 లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు మాట్లాడుతూ అర్హత ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు అందజేశామన్నారు

# రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉద్యోగి వెంకటరాజు మృతి

చేజర్ల మార్చి 02 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) రోడ్డు ప్రమాదంలో సోమశిల ప్రాజెక్టు కలువాయి ఒకటో సబ్ డివిజన్ ఇరిగేషన్ కి చెందిన వర్కింగ్ ఇన్స్పెక్టర్ నందిమండల వెంకటరాజు ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన శనివారం ఉదయం చేసుకుంది.స్థానికుల వివరాల మేరకు వెంకటరాజు నెల్లూరు నుంచి కలువాయి ఒకటో సబ్ డివిజన్ విధులకు స్కూటీపై వస్తుండగా ఆదూరుపల్లి హెచ్ పి పెట్రోల్ బంక్ చేరే సమయానికి సోమశిల నుంచి నెల్లూరుకు వెళుతున్న ఆర్టీసీ హైర్ బస్సు ఢీకొన్నదని వారు తెలిపారు.తలకు తీవ్ర గాయాలు అవడంతో వెంకటరాజు అక్కడికక్కడే మృతి చెందారని వారు తెలిపారు. సమాచారం అందుకున్న చేజర్ల ఎస్ఐ ఎన్ ప్రభాకర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ



# ద్రాయింగ్ మాస్టర్ కిషోర్ కు జాతీయస్థాయిలో సన్మానం

**వరుసగా రెండోసారి జాతీయస్థాయిలో ప్రతిభ**

చేజర్ల మార్చి 02 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ డ్రాయింగ్ మాస్టర్ తోట కిషోర్ కుమార్ ఈయన



కుల్లూరు గ్రామ కాపురస్తుడు 2వ తేదీ శనివారం విజయవాడలో డ్రీమ్స్ వర్క్ ఆర్ట్ గ్యాలరీ వారు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రకళా ప్రదర్శనలో తన అద్భుతమైన ప్రతిభ చూపించి గోల్డ్ మెడల్ తో సన్మానం అందుకున్నారు. జాతీయస్థాయిలో సన్మానం మన తెలుగువాడు అందుకోవడం మన తెలుగు జాతి గర్వించదగ్గ విషయం. ఈయన పోయిన సంవత్సరం జాతీయ స్థాయిలో బెస్ట్ క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డు అందుకున్నారు.ఈ సంవత్సరం కూడా జాతీయస్థాయిలో



సన్మానం అందుకోవడం పట్ల తన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తులు తోటి సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# ధైర్యంగా పోరాడే వ్యక్తి నారాయణ

**- నారాయణ ఎవరికి భయపడరు**
**- ఎన్నో ఇబ్బందులు పెడుతున్న వైసీపీ నేతలు**
**- తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ హాల్ లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు టీడీపీలో చేరిక సందర్భంగా భారీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విచ్చేశారు. చంద్రబాబుకు వీపీఆర్‌తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ టీడీపీ అగ్రనాయకులతో కలిసి ఘనస్వాగతం పలికారు. సభావేదికపై ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబుతో కలిసి నారాయణ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పలు అంశాలపై మాట్లాడారు. ఈ క్రమంలో మాజీ మంత్రి, నెల్లూరు నగర సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ గురించి ఆయన ప్రస్తావించారు. మృదుస్వభావి అయిన నారాయణ లాంటి వ్యక్తిని వైసీపీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెడుతున్నారో మీరందరూ చూస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. కానీ నారాయణ



కూడా అందుకు ధీటుగా ఒకటే ఆలోచించారని చెప్పారు. తాను ఏ తప్పు చేయను.. చేయబోనని... తాను పోరాడుతూనే ఉంటానని ధైర్యంగా నిలబడిన వ్యక్తి నారాయణ అని కొనియాడారు. ఎవరేమి చేసుకున్నా ప్రజాసంక్షేమం, నెల్లూరు అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళు తున్నారని ప్రసంశించారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు నగర నియోజకవర్గం నుంచి నారాయణను గెలిపించుకుని వారందరికీ తగిన బుద్ధి చెప్పాలన్నారు.

# సేంద్రీయ వ్యవసాయంతో ప్రయోజనాలు.



**భారత్లో కొంతకాలంగా ఆ వైపుగా జరుగుతున్న కృషి .**
**ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం పైన పెరిగిన అవగాహన నేపథ్యంలో ప్రభుత్వాలపై పెరిగిన బాధ్యత .**

**-వడ్డేపల్లి మల్లేశం 9014206412**
**-17.02.2024**

సేంద్రియ వ్యవసాయానికి చిరునామాగా మారిన కేరళ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం సేంద్రియ సాగును ప్రోత్సహించడానికి 2010లో ప్రత్యేక విధానాన్ని ప్రకటించగా ఇటీవల మరింత బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలుస్తుంది . రాబోయే ఐదేళ్లలో ఐదువేల హెక్టార్లలో సేంద్రియ సాగును విస్తరించడం లక్ష్యంగా పెట్టుకోగా ఆ రాష్ట్ర వ్యవసాయ శాఖ పరిధిలోని 10 శాతం పంట భూమిని సేంద్రీయ సాగుకు కేటాయించాలని కేరళ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం భారతదేశంలోని ఇతర అన్ని రాష్ట్రాలకు కనువిప్పు కలగాలి .ఆ కృషి నిరంతరం కొనసాగిన కారణంగా 2017లో 7355 హెక్టార్లు ఉన్నటువంటి సేంద్రీయ వ్యవసాయ భూమి 2022 నాటికి 73,543 హెక్టార్ల కు పెరిగింది. అంటే కేరళ చేస్తున్న కృషిని ఆచరించడం అన్ని రాష్ట్రాల బాధ్యత అని తెలుసుకుంటే మంచిది. ఏదిఏమైనా దేశంలో సేంద్రియ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో ఈ విధానం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రయోజనాలను కూడా చర్చించుకోవడం అవసరం .సేంద్రియ వ్యవసాయం ఎదుర్కొంటున్న సమస్యలు- ప్రయోజనాలు- నిర్వచనం రసాయన ఎరువులు పురుగు మందులకు భిన్నంగా స్థానికంగా ఉండే వనరులు, ప్రకృతి, జంతుజాలం, పశుపక్షాదుల నుండి వచ్చే పదార్థములతో కూడిన స్వదేశీ పద్ధతిలో చేసే వ్యవసాయాన్ని సేంద్రియ వ్యవసాయం లేదా సహజ వ్యవసాయం అంటారు .ఎన్నో అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా అనుసరిస్తున్న ఈ పద్ధతిలో వాతావరణ మార్పులకు అనుగుణంగా మలుచుకోవడం, పర్యావరణ కాలుష్యాన్ని నివారించడం , వ్యవసాయ ఉత్పాదకతను రైతు ఆదాయాలను గణనీయంగా పెంచడం వంటి లక్ష్యాలు దీనిలోని అంతర్భాగాలుగా వున్నాయి. గత సంవత్సరం సేంద్రియ వ్యవసా- యాన్ని జాతీయస్థాయిలో విస్తృత ప్రచారాన్ని తీసుకురావడానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం పైన జాతీయ స్థాయిలో కార్యక్రమాన్ని ప్రకటించినట్లుగా తెలుస్తున్నది. సేంద్రియ వ్యవసాయాన్ని విస్తృత పరచడం వలన భూసారం నేల యొక్క నీటి నిలువ సామర్థ్యంతో పాటు కరువు పరిస్థితులకు తట్టుకునే శక్తి పెరుగుతుంది .అధిక భారంతో పాటు రసాయన ఎ రువులు పురుగుమందుల పైన ఆధారపడవలసి రానందున రైతులకు పని భారం తప్పుతుంది . తద్వారా నదులు చెరువులు, కాలువల్లో కాలుష్యం తగ్గడంతో పాటు ప్రతికూల ప్రభావాన్ని కూడా తట్టుకొని పంటలు పండే ఆస్కారం ఉంటుంది . పరపరాగ సంపర్కం ఫలదీకరణానికి సంబంధించి ప్రకృతిలోనీ జీవరాశి ముఖ్యంగా తేనెటీగలు పక్షులు, సీతాకోకచిలుకలు భూమిలోని వాన పాములు ఇతరత్రా జీవరాశి కి ఎలాంటి నష్టం వాటిల్లదు. ఎరువుల వాడకంతో పోల్చుకున్నప్పుడు సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులలో విటమిన్లు ఖనిజలవణాలు వంటి పోషక విలువలు ఘనంగా ఆహారము ద్వారా అందే అవకాశం ఉన్నది. రైతు ఉత్పత్తులకు అధిక గిరాకీ ఉండడంతో అన్నదాతలు లాభాల బాటన పయనించే అవకాశం ఉంటుంది. అయితే సేంద్రియ వ్యవసాయం అమలు చేసే క్రమంలో కొన్ని నిబంధనలు మార్గదర్శకాల ప్రకారంగా అమలు పరచాలని, అందుకు కొంత రైతులకు అవగాహన పెంపొందించాలని వ్యవసాయ రంగ నిపుణులు చేస్తున్న సూచన తొలి దశలో రైతులకు కొంత ఇబ్బంది కావచ్చు .2020లో ప్రపంచవ్యాప్తంగా పట్టిపీడించిన కోవిడ్ లో భాగంగా భారతదేశంలో ఎదుర్కొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రజలలో పోషకాహారం పైన అవగాహన పెరిగిన విషయం కాదనలేము. అదే సందర్భములో సేంద్రియ ఆహార పదార్థాల యొక్క గిరాకీ భారీగా పెరగడంతో పాటు ప్రభుత్వాలు కూడా కొంత తమ బాధ్యతను గుర్తించినట్లుగా భావించవచ్చు. అయితే నేమి 2028 వరకు చౌక ధర దుకాణాల ద్వారా బియ్యాన్ని ఉచితంగా ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించి అదే పోషకాహారమని చేతులు దులుపుకుంటే సరిపోదు .అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం గా 2022లో ఇండియాలో సుమారు 91 లక్షల హెక్టార్లలో సేంద్రియ వ్యవసాయం సాగవుతున్నట్లుగా గణాంకాలు తెలియజేస్తున్నాయి . వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం 2022- 23లో భారతదేశంలో 29 లక్షల మెట్రికె టన్నుల సేంద్రియ ఉత్పత్తులను రైతులు పండించినట్లు తెలుస్తుంది . ఉత్పత్తి అయినప్పుడు ఇతర దేశాలకు ఎగుమతి కూడా తప్పదు కదా ! సేంద్రియ ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో గిరాకీ పెరుగుతున్న దృష్ట్యా ఆ అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా దేశీయంగా ప్రజలకు పోషక విలువలు అందించడంతోపాటు కొంతవరకు చౌకగా ఆహార ధాన్యాలను అందించడానికి అవకాశం ఉంటుంది . ఇదే సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాగు విస్తీర్ణాన్ని పెంచడంతోపాటు సేంద్రీయ వ్యవసాయ మనుగడకు పలు చర్యలు తీసుకోవడంతో పాటు అన్నదాతల ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా ప్రభుత్వాల కార్యాచరణ ఉండాలి . అదే సందర్భంలో ఏ రకాల ఆహార పంటలు పండించాలో ప్రభుత్వం సూచించడం ద్వారా దేశంలో కొరత ఉన్న ఆహార పదార్థాలను పండించుకోవడానికి అవకాశం ఉంటుంది.తద్వారా దిగుమతి భారం తగ్గించుకోవచ్చు. ఏ ఉత్పత్తి అయినా సేంద్రియ పద్ధతిలో కొనసాగాలన్నదే మనందరి ఆశయం కావాలి.అందుకు అందరం అవైపుగా ఆలోచన చేయాలి.

# నూతన వధువరూలను ఆశీర్వదించిన మాజీ ఎంపీ, ఆత్మకూరు ఎమ్మెల్యే.

మర్రిపాడు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :మర్రిపాడు మండలం కృష్ణాపురం వైఎస్సార్సీపీ నాయకులు ముట్టుకుంద లక్ష్మిరెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమారుడి వివాహ వేడుకలకు నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిలు హాజరై నూతన వధువరూలను ఆశీర్వదించారు.ముట్టుకుంద లక్ష్మిరెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమారుడు మనోహర్ రెడ్డి వివాహం బ్రాహ్మణపల్లికి చెందిన సంగన లక్ష్మినారాయణ, రాజేశ్వరిల కుమార్తె మహాలక్ష్మి హిమజతో కృష్ణాపురంలోని ముట్టుకుంద లక్ష్మిరెడ్డి నివాసంలో శనివారం రాత్రి జరిగిన వివాహ వేడుకలకు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి హాజరైన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిలు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు.



# తంగడపల్లి గ్రామంలో ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం

సంగారెడ్డి జిల్లా సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి వీరేందర్:సదాశివపేట మండలం తంగేడు పల్లి గ్రామం శివారులో కొలువైన శ్రీకోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర ఆశ్రవ- ంము నందు శ్రీ శివ యోగి శివచార్య స్వామి ఆధ్వరంలో 28 వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాలు శనివారం నాడు చివరి రోజు శివపార్వతులు కళ్యాణ%శీ% అంగరంగ వైభవంగా జరిగింది అనంతరం శివయోగి శివచార్య మహా స్వామికి తుల భారం కార్యక్రమం నిర్వహించిన భక్తులు అనంతరం భక్తులకు దర్శన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలు మఠల పీఠాధిపతులు భక్తులు భారీగా పాల్గొన్నారు అనంతరం భక్తులకు తీర్థ



ప్రసాదాలు వితరణ చేశారు.

# సంగారెడ్డి కాలుష్య పరిశ్రమలపై చర్యలు తీసుకోండి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లాలో కాలుష్యాన్ని వెదజల్లుతున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో పిసిబి కార్యాలయం ఏవో శ్రావణ్ కు శనివారం వినపత్రం సమర్పించారు. జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం వల్ల మంజీరా జలాలు కలుషితమవుతున్నాయని చెప్పారు కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సింలు నరసింహారెడ్డి మహేష్ పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లా రేపు బీసీ గురుకుల ప్రవేశ పరీక్ష.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టి మాణిక్యం:మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 6, 7, 8వ తరగతిలో మిగిలిన సీట్ల కోసం ప్రవేశ పరీక్ష ఈ నెల మూడో తేదీన నిర్వహిస్తున్నట్లు బీసీ గురుకుల పాఠశాల రీజినల్ డైరెక్టర్ ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట జిల్లాలో ఆరు పరీక్ష కేంద్రాల్లో ఒక వెయ్యి 480. మెదక్ జిల్లాలో 14 కేంద్రాల్లో 3391, సంగారెడ్డి జిల్లాలో 10 కేంద్రాల్లో 236 విద్యార్థులు పరీక్ష రాస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు పరీక్షలు రాసి గురుకుల పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుచుకోవాలని డైరెక్టర్ ప్రభాకర్ తెలిపారు.



# అధికారులందరికీ జనం సాక్షిగా ఒకటే విజ్ఞప్తి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,ఇసుక, మట్టి, బూడిద, బండ, భూమి దోపిడీ చేస్తున్నాడు అంటే వాళ్ళు ఎవ్వరైనా మీ పరిధిలో మీరు చర్యలు తీసుకోండి... నా పేరు చెప్పినా, వదిలిపెట్టకండి.మళ్లీ మళ్లీ చెప్తున్నా... నా పేరు చెప్పినా సరే .. దోపిడీ, దందాలు , పైరవీలు చేస్తే మీ చర్యలు మీరు తీసుకోండి. నన్ను నమ్మిన ప్రజలకు నేను చూపించుకుంటున్న కృతజ్ఞత మధ్యలో ఏ దోపిడీ దారుడు వచ్చినా చూస్తూ సహించేది లేదు.. వదిలిపెట్టేది లేదు..అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.

# సంగారెడ్డి జిల్లా కంది మండలం సిసి రోడ్డు పనులను ప్రారంభించిన వైస్ ఎంపీపీ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రం పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన 10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను వైయస్ ఎంపీపీ లక్ష్మణ్ గౌడ్, శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా కలెక్టర్ తో మాట్లాడి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సభ్యులు నందకిషోర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ పాల్గొన్నారు.

# కొండకల్ గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలంలోని కొండకల్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం మూడు రోజుల నుండి కన్నుల పండుగగా సాగింది ఇందులో భాగంగా ఈరోజు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి నీరు తీసుకువచ్చి అభయాంజనేయ స్వామికి అభిషేకం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మాజీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కొండకల్ ఎంపీటీసీ బద్దం సురేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించారు.



# పేరెంట్స్ ఇది మర్చిపోకండి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టి మాణిక్యం :సంగారెడ్డి జిల్లా పరిధిలోని పేరెంట్స్ అందరు పనులన్నీ పక్కనపెట్టి రేపు కొంత సమయాన్ని మీ పిల్లల ఆరోగ్యం కోసం వేచించాలని వైద్యులు సూచించారు. రేపు దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం జరగనుండగా ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో వ్యాక్సిన్ వేయించాలని సూచించుచున్నారు. ఇప్పటికే ఐపివి వేయించిన ప్రభుత్వం అందించే పల్స్ పోలియోను వేయించాలని అవగాహన కల్పిస్తున్నారు. మీరు దగ్గరలోని పల్స్ పోలియో కేంద్రానికి పిల్లలను తీసుకెళ్లండి వెళ్లి పోలియో చుక్కలు వేయించుకోవడం మర్చిపోకండి.



# ఆస్తి పన్నులపై 90 శాతం వడ్డీ మాఫీ

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ : నర్సాపూర్ పట్టణంలో ఇంటి పన్ను బకాయి లపై 90 శాతం వడ్డీ మాఫీని పట్టణ వసూలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జైరాం నాయక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తి పన్ను బకాయి లపై వన్ టైం స్కీం కింద 2022-2023 ఆర్థిక సంవత్సరం వరకు బకాయి గల ఆస్తి పన్నులపై 90 శాతం వడ్డీ మాఫి చేసి 10 శాతం వడ్డీతో మాత్రమే మీ బకాయిలను చెల్లించాలని తెలిపారు. మార్చి నెల 31 తేదీ వరకు ఈ అవకాశం ఉంటుందని అన్నారు.ఇంతకు ముందే 100 శాతం వడ్డీ తో కలిపి బకాయి చెల్లించిన వారికి రాబోయే ఆర్థిక సంవత్సరంలో అడ్వాన్స్ రూపంలో అట్టి రూపాయలు సర్దుబాటు చేయబడుతుందని మున్సిపల్ కమిషనర్ జై రాం నాయక్ లిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# అల్ ఇండియా లాయర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం.

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా, అల్ ఇండియా లాయర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా సర్వసభ్య సమావేశం స్థానిక శ్రామిక భవన్ లో న్యాయవాది గోసిక ప్రకాష్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి అసంపల్లి రవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి,ఐ లు స్టేట్ వాయిస్ ప్రెసిడెంట్ చందాల శైలేజ , సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ముత్యం రావ్ ముఖ్యఅతిథిలుగా ప్రసంగించారు. ఎజెండా గా ఐ లు మెంబర్షిప్ ను పెంచుకోవడం,జిల్లా మహాసభలు ఏర్పాటు గురించి చర్చ. నూతన చట్టాలపై క్లాసెస్ రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు,స్థానిక న్యాయవాదులు




వారి సమస్యలు పరిష్కారం.మరియు వివిధ విషయాలు చేర్చిచారు.

# ఆసంపల్లి శ్రీనివాస్ కి గోదావరిఖని మహిళల మద్దతు

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,ప్రముఖ సినీ నిర్మాత , మైత్రి రిసార్ట్స్ అధినేత ఆసంపల్లి శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ టికెట్ ఇవ్వాలని గోదావరిఖనికి చెందిన పలువురు మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.గోదావరిఖనిలోని ఆయాన్సు బంకిట హాల్లో శుక్రవారం జరిగిన ఆసంపల్లి ఆత్మీయ సమ్మేళనంలో పలువురు మహిళా నాయకులు మాట్లాడుతూ ప్రజల మనిషి , ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తి ఆసంపల్లి శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో పెద్దపెల్లి ఎంపీగా గెలిపించుకుంటామని పలువురు ప్రతిజ్ఞ చేశారు . మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి , స్థానికుడు, సింగరేణి కార్మికుని ముద్దుబిడ్డ ఆసంపల్లి శ్రీనివాస్ ఎలాంటి పదవి లేకుండానే చాలామంది యువతకు ఉపాధి కల్పించారని, ఎంపీగా గెలిస్తే ఈ ప్రాంత అభివృద్ధి తో పాటు య-ువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పలువురు వక్తలు స్పష్టం చేశారు. ఆసంపల్లి శ్రీనివాస్ కు కాంగ్రెస్ టికెట్ కేటాయించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు లకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి ఎంపీ టికెట్ ఆశిస్తున్న ఆసంపల్లి శ్రీనివాసుని ఆత్మీయ సమ్మేళన నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ



మహిళ నాయకులు దెబ్బేట ప్రేమ ,కొండ్ర రాజేశ్వరి, అరికెళ్ల సువర్ణ, యువ నాయకులు దెబ్బట సతీష్, ఎలకపల్లి వినోద్,గుమ్మడి బన్ను, బట్టు జలపతి, అరికెళ్ల సదానందం, అరికిల్ల నరేష్, ఎండి గుంశా వలి తో పాటు పలువురు స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు గృహజ్యోతి పథకం ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా 6 గ్యారంటీల అమలకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అందులో భాగంగా మహాలక్ష్మి పథకంలో ఉచిత ప్రయాణం, 10లక్షల వరకు ఆరోగ్యశ్రీ మీద ఉచిత వైద్యం, అందిస్తున్నామని నేడు గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ప్రతి ఇంటికి అందజేస్తున్నామని ఈ రోజు రామగుండం 21వ డివిజన్ ముబారక్ నగర్ లో జీరో మీటర్ కరెంట్ బిల్లుని వినియోగదారులకు అందజేసిన మాన్యశ్రీ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని ఇందులో భాగంగానే ఈరోజు 200 యూనిట్ల వరకు గృహ జ్యోతి పథకంలో భాగంగా జీరో కరెంటు మీటర్ బిల్లుని వినియోగదారులకు అందజేయడం జరిగిందని,వినియోగదారులకు జీరో కరెంటు బిల్లుని అందజేసిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్



వినియోగదారులతో సంభాషించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట 21వ డివిజన్ కార్పొరేటర్ అమ్రిన్ ఫాతిమా సలీం బేగ్, డివిజన్ ప్రెసిడెంట్ గారి తో పాటు కార్పొరేషన్ కార్పొరేటర్లు వివిధ ప్రముఖ నాయకులు ఆయా విభాగాల అధ్యక్షులు తదితరులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవి లక్ష్మీనర్సయ్య సేవలకు దక్కిన గౌరవం. శ్రీపాద సేవ పురస్కారంతో ఘనంగా సత్కారం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లాసామాజిక సేవా తత్పరుడు.సంఘసంస్కర్త.మాజీ పోలీస్ కానిస్టేబుల్ దేవీ లక్ష్మీ నర-సయ్య సేవలకు అరుదైన గౌరవం దక్కింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి పురస్కరించుకొని శనివారం నిర్వహిస్తున్న అధికారిక వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు స్వచ్ఛంద సేవకులను గుర్తించి సత్కరించారు. దీనిలో భాగంగా సామాజిక స్వచ్ఛంద సేవకులు, దళిత రత్న అవార్డు గ్రహీత దేవి లక్ష్మి నరసయ్య ను ఘనంగా సత్కరించారు.. గతంలో శ్రీపాద జయంతి సందర్భంగా 2009లో శ్రీపాద రక్తదాత అవార్డు, 2010లో శ్రీపాద ప్రాణదాత అవార్డు కూడా అందుకున్నారు లక్ష్మీనర్సయ్య. ముఖ్య అతిథిగా హాజ-ైన మాజీ సర్పంచ్, కేశోరామ్ సిమెంటు కర్మాగారం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య మాట్లాడుతూ తన విలువైన పోలీస్ ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసి ప్రజాసేవలో



నిమగ్నమవుతూ నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తు ప్రజల్లో తనకు మంచి పేరు ఉందని సేవా కార్యక్రమాల ద్వారానే మనిషి పునీతుడు అవుతాడని అన్నారు. శ్రీపాదరావు జయంతి రోజున సంఘ సేవకులను గుర్తించి.. గౌరవించి. సత్కరించడం ఎంతో సంతోషంగా

# చైనా దేశంలో జరిగినటువంటి ఎక్స్పోలో మన గోదావరిఖని ప్రాంత ఫోటోగ్రాఫర్ రెడ్డి భాస్కర్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: 29,1,2, తేదిలలో చైనా దేశంలోని షాంగై లో జరుగుతున్నటువంటి ఫోకస్ ఆన్ ప్రో ట్రెడిషనల్ ఎల్ఈడి ఎగ్జిబిషన్ మేళాకు మన గోదావరిఖని ప్రాంతానికి చెందిన పెద్దపల్లి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు రెడ్డి భాస్కర్ ఆదేశ (చైనా )ఆహ్వానం మేరకు వెళ్లి మన ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. వారు ఈ యొక్క ఫోకస్ ఆన్ ప్రో ఎల్ఈడి స్క్రీన్స్ ఎక్స్పోను విజయవంతంగా పూర్తి చేసుకుని అక్కడ ఘన సన్మానం పొంది తేదీ :08-03-24 రోజున భారతదేశానికి తిరిగి రాబోతున్నారు. వారికి ఈ యొక్క హానర్ లభించినందుకు మన ప్రాంతానికి చెందిన గోదావరిఖని ఫోటోలు వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శనగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్




మరియు అసోసియేషన్ సభ్యులందరూ కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఘనత సాధించిన రెడ్డి భాస్కర్ కు మరొకసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జహీరాబాద్ పార్లమెంట్ స్థానంపై మూడు పార్టీల ఫోకస్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :జహీరాబాద్ పార్లమెంట్ పై ప్రధాన పార్టీలు ఫోకస్పెట్టాయి. ఎలాగైనా ఈ స్థానాన్ని తమ ఖాతాల్లో వేసుకునేందుకు అధికార కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్, మూడు పార్టీలు పావులు కలుపుతున్నాయి. వివిధ కార్యక్రమాలలో ఇప్పటినుంచి నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. మండల స్థాయి సమావేశాలతో బిజెపి యువతను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తుండగా, సానక సమావేశాలు టిఆర్ఎస్ నిర్వహిస్తుంది అట్లాంటప్పుడు ప్రధాన మూడు పార్టీల మధ్య కృష్ణమైన పరిస్థితి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.



# శ్రీపాద రావు 87వ జయంతిని సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్‌లో పండ్ల పంపిణీ

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: స్వర్గీయ మాజీ శాసన సభాపతి శ్రీ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతిని పురస్కరించుకుని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర అధ్యక్షులు శ్రీ బొంతల రాజేష్ హాజరై శ్రీపాద రావు మన రాష్ట్రానికి మరియు మన జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు. వారు మొదట వారి స్వగ్రామం అయిన దన్వాడలో సర్పంచ్‌గా గెలిచి అంచెలంచెలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాసన సభా స్పీకర్‌గా ఎదిగినారు. మరియు రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్రవేసుకుని అజాత శత్రువుగా కష్టం వస్తే ప్రజల మధ్యలో ఉండి వారి కష్ట సుఖాలలో పాలు పంచుకొనే పద్ధతిని చూసి ఇతర రాజకీయ నాయకులు నేర్చుకున్నారు. స్పీకరు పదవికి వన్నె తెచ్చే విధంగా అన్నీ పార్టీల వారితో మరియు అన్నీ వర్గాల వారితో స్పీకర్‌గా ప్రశంసలు అందుకున్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసింది శ్రీపాదరావు అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దెల్లి ప్రకాష్, చుక్కల శ్రీనివాస్, బొమ్మక రాజేష్, నాయిని ఓదెలుయాదవ్, కొప్పుల శంకర్, సింహాచలం, ఆడెపు రవి,



అనుమ సత్యనారాయణ, బూర్ల శ్రీనివాస్, ఎండ గౌస్, మాలెం మధు, గడ్డం సతీష్, బోయిని మల్లేష్‌యాదవ్, కారం వినయ్, దశరథం, తోట లక్ష్మణ్, రంజిత్ నారాయణ, నాజీమోద్దీన్, శివ, యూత్ కాంగ్రెస్ మరియు హాస్పిటల్ సిబ్బంది మరియు సూపరింటెండెంట్ దయాల్‌సింగ్, ప్రిన్సిపాల్ హిమబిందు, ఆర్ఎంఓ అప్పారావు పాల్గొన్నారు.

# కొల్చారంలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ జిల్లా మండల కేంద్రమయిన కొల్చారంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు వందల యూనిట్లు ఫ్రీ కరెంట్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా పలువు-రు లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారు మల్లేశం గౌడ్ ఇతర కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా జీరో బిల్లును అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ముందు 6 గ్యారంటీలకు మాటిచ్చి ఇప్పుడు వాటిని అమలుపరుస్తూ మాట నిలబెట్టుకున్న పార్టీగా కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉండడం కాంగ్రెస్ పార్టీ నాయకులుగా కార్యకర్తలుగా తాము గర్వపడుతున్నామన్నారు.గత పాలకులు ఇచ్చిన హామీలను పదేళ్లు అధికారంలో ఉండి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా తెలంగాణలో నిర్లక్ష్యం చేసిన విషయం అందరికీ తెలిసిందేనని గుర్తు చేశారు.గొర్రెలు బర్రెలు చాపల చెరువు అనుకుంటూ నిరుద్యోగులను విస్మరించిన గత ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పరచినందుకు తెలంగాణ ప్రజలకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మాట నిలుపుకున్నారు. రేవంత్ రెడ్డి తాను ప్రమాణస్వీకారం చేసిన లాల్ బహుదూర్ స్టేడియంలోనే నిరుద్యోగులకి నియమాక పత్రాలు అందజేసి గొప్ప మనసు చాటుకున్నారు.ఉద్యోగులకి ఒకటో తారీకు నాడే జీతాలు వేసి కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని చాటుకున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా తెలంగాణలో అత్యధిక ఎంపీలు



గెలిపించుకుని తెలంగాణ గలాన్ని వినిపించి సోనియా గాంధీ గారికి కానుక ఇవ్వడానికి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, అంసన్పల్లి మాజీ సర్పంచ్ మంద శ్రీనివాస్, మెదక్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఆది నాగేశ్వరరావు, కొల్చారం గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఆశన్నగారి శ్రీశైలం, కొల్చారం మండలం మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ బాలరాజ్, గంధం కృష్ణ, ఎలక్ట్రికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధనలో అమరవీరులకు ఘన నివాళి

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:ఎస్సీ వర్గీకరణ సాధనలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఘన నివాళి రోజున మంద కొమురమ్మ కాలనీవాసుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంద కొమురమ్మ కాలనీవాసుల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రాసపెల్లి రవికుమార్ అధ్యక్షతన స్థానిక గోదావరిఖని మెయిన్ చౌర-స్తాలో యస్.సి. వర్గీకరణ సాధనలో అసువులు బాసిన మాదిగ అమర వీరులందరికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. రాసపెల్లి రవికుమార్ మాట్లాడుతూ జాతి అస్తిత్వం కోసం ఆత్మగౌరవం కోసం హక్కుల కోసం తృణపాయంగా ప్రాణాలు అర్పించిన వీరులు ఎల్లప్పుడూ మాదిగ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగడం ద్వారా మాదిగలకు సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధి చెందడానికి మరో మార్గం లేదు. కనుక రాజీ లేకుండా పోరాటం చేస్తున్నామని అన్నారు. అయితే గత పాలకులు చేసిన మోసం నిర్లక్ష్యం ద్రోహం వల్లనే మాదిగ బిడ్డలు యుద్ధంలో నేలకొరిగారని అన్నారు. అమరవీరుల త్యాగాలు, వేలాదిమంది కార్యకర్తల శ్రమ, లక్షలాది ప్రజలు పెట్టుకున్న నమ్మకం వల్ల ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధానమంత్రి ప్రత్యేక చొరవ చూపిన నేపథ్యంలో విజయ పిలుపు కోసమే మాదిగలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణను సాధించి మాదిగ అమరవీరులకు ఘన నివాళులు తెలుపుతామని అన్నారు. మాదిగ అమరుల ఆశయ సాధన కోసం జాతి యావత్తు పునరంకితమై ముందుకు సాగాలని అన్నారు.



వీరులకు ఏనాడు మరణం ఉండదని, చరిత్రలో చిరస్మరణీయులగా చిరకాలం కీర్తించబడతారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు ఉద్యమం ముందుకు సాగుతుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పులేటి పర్వతాలు, జిల్లా నాయకులు మాతంగి కుమార్, కన్నూరి ధర్మేందర్, జలంపెల్లి రాజలింగము, పతకల సంపత్, చిలుక భాస్కర్, గుండ్ర కొమురయ్య, ఏలూరి రాంబాబు, కండె కుమారస్వామి, బొబ్బిలి మల్లన్న, తాండ్ర శంకర్, కొమ్ము దేవేందర్, కోండ్ర శ్యామ్, సలిగంటి రమేష్, బోయిని సదానందం, మాటూరి నర్సింగరావు, కోండ్ర వెంకన్న, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి కి కొత్త సిఐ గా మమ్మద్ హబీబుల్లాఖాన్




శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ కు నూతన సీఐ గా మమ్మద్ హబీబుల్లాఖాన్ శనివారం నియామికమయ్యారు. ఈయన బహుదూర్పుర పోలీస్ స్టేషన్ నుంచి శంకర్పల్లికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ వినాయక రెడ్డి నగరంలోని బాలనగర్ పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఒకే గ్రామంలో ముగురు ఉపాధ్యాయులు గా ఎన్నికై

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం తెలంగాణ గురుకుల ఫలితాలు విడుదల కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామానికి చెందిన నదరి, అశోక్ భౌతిక శాస్త్రం, గుడిమే నాగేష్ (తెలుగు), మదుపతి సిద్దయ్య స్వామి (జ్వలజీ ) ముగ్గురు ఉపాధ్యాయులు ఫలితాలు పోందదం సంతోష కరనియమని.వారు తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన కావడం గ్రామస్తులు గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## ఉద్యమకారుడుని కోల్పోవడం బాధాకరం

**డాక్టర్ చెరుకు సుధాకర్**

రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన గద్దం స్వామి అనే ఉద్యమకారుడు ఇటీవల కాలంలో మరణించడం బాధాకరమని స్వామి మరణం తీరని లోటని ఆయన సంతాప సభలో మాట్లాడుతూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుడు సామాజికవేత్త ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన డాక్టర్ చెరుకు సుధాకర్ శనివారం లక్ష్మాపురం గ్రామంలో గద్దం స్వామి సంతాప సభలో మాట్లాడుతూ అన్నారు .ఉద్యమకారుడు గద్దం స్వామి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విరోచితమైన పోరాటాలు చేసిన వ్యక్తిని డాక్టర్ చెరుకు సుధాకర్ కొనియాడారు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశాడు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు రాష్ట్ర నాయకులు ఎస్కే చాంద



ఉద్యమకారుల ఫోరం రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్..సురేష్ గద్దం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు వందనం

– మంత్రి పొంగులేటి ఔదార్యానికి కృతజ్ఞతలు తెలుపుకున్న బాధితుడు

ఖమ్మం : సరిగ్గా రెండు నెలల క్రితం (జనవరి 2న) తిరుమలాయపాలెంలో ప్రజాపాలన సభ ముగించుకుని మంత్రి పొంగులేటి ఖమ్మం వస్తున్న సమయంలో ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి వద్ద వరంగల్ – ఖమ్మం ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. గమనించిన మంత్రి హుటహుటిన తన కాన్వాయ్ ను ఆపి ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తికి ధైర్యం చెప్పారు. అనంతరం 108 ద్వారా ఖమ్మంలోని తన కిమ్స్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించేందుకు చొరవ చూపారు. ప్రస్తుతం తీవ్రగాయాల బారి నుంచి కోలుకున్న ఆ వ్యక్తి కుటుంబ సమేతంగా రెండు రోజుల క్రితం ఖమ్మం పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి



శ్రీనివాస రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి తన పట్ల చూపిన ఔదార్యానికి కృతజ్ఞతలు తెలుపుకున్నాడు. ఆరోగ్యం సరిగ్గా చూసుకోవాలని బాధితుడికి మంత్రి పొంగులేటి సూచించారు. ఎల్లవేళలా ఆపదలో అండగా ఉంటాననే భరోసా కూడా ఇచ్చారు

## మాజీ ఎంపికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ :భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకలు స్థానిక భువనగిరి యమ్ యన్ ఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ, సింగిల్విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి కలిసి శాలువా కప్పి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్కూరి బిక్షపతి, కోమ్ము యాదయ్య, ఏలురి రవి, కూనూరు సుధాకర్, కడగంచి జంగయ్య, గుండాల అంజయ్య, గుంటోజు కృష్ణమాచారి, సుర్వి హరిబాబు, శుభకోటి శశికృష్ణమాచారి, నూకల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ :భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకలు స్థానిక భువనగిరి యమ్ యన్ ఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ, సింగిల్విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి కలిసి శాలువా కప్పి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్కూరి బిక్షపతి, కోమ్ము యాదయ్య, ఏలురి రవి, కూనూరు సుధాకర్, కడగంచి జంగయ్య, గుండాల అంజయ్య, గుంటోజు కృష్ణమాచారి, సుర్వి హరిబాబు, శుభకోటి



శశికృష్ణమాచారి, నూకల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## పోరాట పటిమకు నిప్పు కనిక ఆజాద్.

రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో శనివారం చంద్రశేఖర్ ఆజాద్ 93 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎర్రగడ్డ సెంటర్ లో ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త వేములసైదులు పాల్గొని వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ కి లొంగని స్వాతంత్ర్య సమర యోధుడు చంద్రశేఖర్ అజాద్.అని భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల సహచరుడిగ దేశం గర్వించదగ్గ ఉద్యమకారులల్లో ఒకరుడిగా తను 25 సంవత్సరాల వయసులోనే శత్రువు చేత చిక్కక తనను తాను ఆత్మాహుతి చేసుకొని వీర స్వర్గం పొంది , అమరవీరునిగా భారత ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగ నిలిచారని చంద్రశేఖర్ అజాద్ ను మరొకమారు యువత గుర్తుచేసుకొని ఆయన ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు భాగమయ్యి ప్రతి రంగంలో పోటీ తత్వంతో రాణించి సామాజిక సేవలో యువత మీ బాధ్యతగా కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఈదులకంటి శివకుమార్ , గణేష్



,చిల్ల యాదగిరి , కన్నెబోయిన నవీన్ , నడిగోటి కమలాకర్ , మరయ్య, ఆరూరి దామోదర్ , జయసుధ,యాదమ్మ , భార్గవి , కమలమ్మ తదితరులు పాల్గొన్నారు

## గృహజ్యోతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ :యాదాద్రిభువనగిరి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఐ.శ్రీనాథ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఐ.శ్రీనాథ్ తెలిపారు.శనివారం మండల కేంద్రంలో గృహ జ్యోతి పథకం ద్వారా మంజూరైన ఉచిత విద్యుత్ జీరో బిల్లును వినియోగదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ జ్యోతి జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, జాబితాలో పేర్లు రానివారి కోసం ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలు రూపొందిస్తున్నదని తెలిపారు. గృహజ్యోతి పథకానికి కావాల్సిన పత్రాలు ఉండి జీరోబిల్లు రానివారు సంబంధిత మండల పరిషత్ కార్యాలయంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ బిల్లుతో ప్రజాపాలన పోర్టల్ లో సరైన వివరాలు నమోదు చేసి రసీదును పొంది ఎలక్ట్రిసిటీ ఏఈ కార్యాలయంలో, రెవిన్యూ కార్యాలయంలో ఇచ్చినచో విద్యుత్



బిల్లును సవరించి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఆయన వెంట చౌటుప్పల్ డిఈ బి.విజయభాస్కర్ రెడ్డి, ఏడిఈ నరేశ్ కుమార్ రెడ్డి ,ఏఈ జోగుల నరసింహా, ఏఏఓ మోసిన్, జేఏఓ పి.శ్రీనివాస్ , సిబ్బంది పీ వేణు, ఎండి చాంద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జరగబోయే కొప్పుల్ జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

**ఖేఢ్ డిపో మేనేజర్ మల్లేషయ్య**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో శంకర్ పేట్ మండల పరిధిలోని కొప్పుల్ గ్రామంలో జరగబోయే శివరాత్రి జాతర మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ఖేఢ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య మరియు స్థానిక ఎస్ఐ శంకరయ్య పాల్గొనడం జరిగింది.అనంతరం ఖేఢ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య మాట్లాడుతూ... జరుగబోయే శివరాత్రి జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు మహాలక్ష్మి పథకం కింద మహిళా మహిళలందరికీ ఉచిత ప్రయాణం ప్రభుత్వం కల్పించినందున వినియోగించుకోగలరని డిపో మేనేజర్ కోరారు.తదుపరి ఆర్టీసీ బస్సులో సుఖవంతమైన ప్రయాణం చేయాలని సుఖంగా ఇంటికి చేరుకోవాలని టెంపుల్ దగ్గర వరకు బస్సు నడుస్తాయని చేయడం జరిగిందని అని ఖేఢ్ డిపో మేనేజర్ మల్లేషయ్య పేర్కొన్నారు.తదుపరి స్థానిక ఎస్ఐ మాట్లాడుతూ...జరగబోయే జాతరకు సంబంధించి శాంతి భద్రతలు ఏర్పాటు చేయడం జరిగింది అని స్థానిక ఎస్ఐ సూచించారు. అని ఖేఢ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సూపర్డెంట్ ఫైనాన్స్ చందుపల్ల గారు. మార్కెటింగ్ అధికారి పాండు.బస్సుపాస్ సాయిలు మరియు. శంకర్ పేట్ సబ్ ఇన్స్పెక్టర్



శంకరయ్య,షీ టీం, ఏఎస్ఐ రాముల ,ఆలయ కమిటీ మెంబర్స్ శంకరయ్య పరమేశ్వర్ రెడ్డి టెంపుల్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు

రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ :బీజేపీ సీనియర్ నాయకులు, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ను పుట్టినరోజు సందర్భంగా గౌడ సంఘం నాయకులు గౌడ సేన జాతీయ అధ్యక్షులు పరిటాల రవి, జై గౌడ రాష్ట్ర కార్యదర్శి కొండ మల్లేశం గౌడ్,శనివారం భువనగిరి యమ్ యన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో శాలువలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు

## ఘనంగా మాజీ స్పీకర్ కు నివాళులు



రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి ఏపి మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద చిత్ర పటానికి ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్ ,ఎంపీడీవో యాకూబ్ నాయక్, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపి ఓ అంజిరెడ్డి,ఏపీవో వెంకన్న, ఏపీఎం టి ఏ సుచరిత, కార్యాలయ సిబ్బంది నరేష్, శేఖర్, ఉమా, యాదగిరి, నర్సిరెడ్డి ,బాబు, సరిత ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శ్రీపాదరావు 83వ జయంతి వేడుకలు.

తిరుమలయపాలెం : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్ దుదిల్ల శ్రీపాద రావు 83వ జయంతి వేడుకలను ఎంపీపీ బోడ మంగిలాల్ నాయక్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగిలాల్ నాయక్ మాట్లాడుతూ తోలి దశ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పోషించి తెలంగాణ రాష్ట్ర సమస్యలను అసెంబ్లీలో గర్జించిన మహనీయుడు శ్రీపాద రావు గారనీ వారి యొక్క సేవలను గుర్తించిన ప్రభుత్వం జయంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాసు , ఎంపిడీవో శేషాద్రి ,మండల



ప్రజా పరిషత్ సీబ్బందులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం నిర్మిద్దాం భావితరాలకు పునాది వేద్దాం

సూర్యాపేట టౌన్,మార్చ్ 02 ( వాస్తవ తెలంగాణ న్యూస్ ) : ఈనెల మార్చి మూడు నాలుగు ఐదు తారీకులలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా అప్పుడే పుట్టిన శిశువుల నుండి ఐదు సంవత్సరంల లోపు పిల్లలందరికీ రెండు పోలియో చుక్కలు ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా శనివారం రోజు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాజీవ్ నగర్ నందు పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా 95281 మంది 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు 591 పోలియో చుక్కల కేంద్రాల ద్వారా 2364 మంది సిబ్బందిని వినియోగించి ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయుటకు మరియు మారుమూల ప్రాంతాలలో ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేయుటకు 27 సంచార బృందాలు, బస్టాండ్లు ఇతర రద్దీ ప్రాంతాలలో ప్రత్యేకంగా 11 పోలియో చుక్కల కేంద్రాలు నిరంతరం కొనసాగే విధంగా 8 మందిని ప్రత్యేక సమన్వయ పర్యవేక్షణ అధికారులుగా నియమించి జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సాధారణ అనారోగ్యానికి గురి అయిన చిన్నారులు నీళ్ల విరోచనాలు, జలుబు, దగ్గు, నీరసంగా ఉన్నా సరే తప్పక పోలియో చుక్కలు వేయించుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులను కోరారు. అన్ని




శాఖల అధికారులు సహకారంతో సమన్వయం చేసుకుంటూ జిల్లా మండల మరియు గ్రామస్థాయిలో పల్స్ పోలియో కార్యక్రమం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విజయవంతం కావడానికి కృషి చేస్తున్నట్లు గౌరవ ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై పోలియో రహిత సమాజానికి కృషి చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పెండ్లం వెంకటరమణ, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్య, వైద్యులు డాక్టర్ శివప్రసాద్ డాక్టర్ హరిప్రసాద్ డాక్టర్ శశాంక్ కార్యాలయ సూపర్డెంట్ శ్రీనివాస్ డిపిఎంఓ కృష్ణ మరియు ఏఎస్ఓ మత్స్యగిరి ఏక స్వామి, రవి ,ఉపేందర్ పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే మూడు విప్లవ పార్టీల విలీన బహిరంగ సభను జయప్రదం చేయండి.

**– కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి**



సూర్యాపేట టౌన్,మార్చ్ 02 (వాస్తవ తెలంగాణ న్యూస్) : ఈనెల మార్చ్ 03 తారీకున ఖమ్మంలో జరిగే మూడు విప్లవ పార్టీల ఐక్యత సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతూ ఈరోజు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో ఎస్వీ డిగ్రీ కాలేజ్ వద్ద ప్రారంభించి సూర్యాపేట పట్టణం మొత్తం బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో మోడీ ఫాసిస్టు విధానాలు రోజురోజుకు ఎక్కువవుతూ, ప్రజలకు జీవించి హక్కు లేకుండా చేస్తున్నారు అన్నారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజల మధ్యన ఐక్యతను దెబ్బతీస్తూ ప్రజల్ని బానిసత్వం వైపు మళ్ళిస్తున్నాడు అన్నారు. మోడీ,ఆర్ఎస్ఎస్ మతతత్వ విధానాలను ఎదుర్కోవాలంటే ఈ దేశంలో విప్లవమే సరైన మార్గం అని అన్నారు.అందుకే విప్లవ పార్టీల ఐక్యత అనివార్యమని అందులో భాగంగానే సిపిఐ (ఎంఎల్) ప్రజపంథా, పీసీసీ సిపిఐ(ఎం.ఎల్ ), సీపీఐ(ఎం.ఎల్) రెవల్యూషనరీ ఇనిషియేటివ్ మూడు విప్లవ పార్టీలు విలీనం అయి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గా ఏర్పడుతున్నాయి అని తెలిపారు. ఈ దేశం కార్మిక వర్గ దేశం, మన దేశంలో సుమారు 45 కోట్ల మంది కార్మికులు ఉన్నారు,కార్మికులు విప్లవం వైపు ప్రయాణించి భారతదేశంలో ఉన్న కార్పోరేటికరణను లేకుండా చేయవలసిన అవసరం ఉన్నది అన్నారు. కార్మిక చట్టాలనూ అనిచివెస్తు,నాలుగు లేబర్ కొడ్లను తెచ్చి కార్మికుల జీవితాలతో , నల్ల చట్టాలు తెచ్చి రైతుల జీవితాలతో ఆడుకుంటున్న మోడీ మరొక్కసారి ప్రధానమంత్రి అయితే ప్రజల జీవించే హక్కును కోల్పోయేలా చేస్తాడు అని అన్నారు. అందుకే మోడీ నీ ఓడించాలంటే విప్లవ శక్తుల ఐక్యతతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఏకంకావల్సిందని అన్నారు. అందుకే ముందుగా మూడు విప్లవ పార్టీలు కలిసి మాస్ లైన్ గా ఏర్పడుతున్నది. ఈ మాస్ లైన్ పార్టీ ప్రతిక్షణం ప్రజల పక్షాన పోరాడే పార్టీ. అందుకే రేపు ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్%డ%బిజిఎన్ఆర్ కాలేజ్ నుండి ప్రజా ప్రదర్శన , పెవిలియన్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య , అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వీరబోయిన రమేష్,పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు భూక్యా రాంజీ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి వాజిద్, జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్, చిత్తలూరు లింగయ్య,మంగమ్మ, ఎల్.హెచ్.పి.ఎస్ నాయకులు నాగేందర్, పివైఎల్ నాయకులు మచ్చ శ్రీకాంత్ కూసి ఉప్పయ్య, రవి,రాజు,జీవన్,నరేష్,జీవన్, మధు,రాఖేష్

# శివ స్వాముల పాదయాత్ర



వాస్తవ తెలంగాణ న్యూస్ : కూసుమంచి నుంచి జీళ్ళ చెరువు వరకు సాగిన యాత్ర శివ నామ స్మరణతో యాత్రలో పాల్గొన 300మంది శివ స్వాములు కూసుమంచి మండల కేంద్రంలో కాకతీయుల కాలం నాటి అతి పురాతన శివాలయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 300మంది భక్తులు శివమాల ధరించారు. నిత్యం స్థానిక శివాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.శనివారం జీళ్ళ చెరువులోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోనుటకు శివ మాలధరణ స్వాములు కూసుమంచి శివాలయం నుండి శివనామ స్మరణ చేసుకుంటూ కాలినడకన యాత్ర చేశారు.ఈ సందర్భంగా వారు ప్రతి ఏటా శివమాల ధరించినప్పుడు జీళ్ళ చెరువులోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటామన్నారు.అనంతరం జక్కేపల్లి గ్రామంలోని నూతనంగా ఏర్పాటు చేసిన సత్య సాయి బాబా మందిరములో పాల్గొని భక్తి శ్రద్ధలతో భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ సర్పంచ్ చెన్న మోహన్ స్వామి,జొన్నలగడ్డ రవి స్వామి, తిరుమల రావు స్వామి,దేవా స్వామి, నాగరాజు స్వామి,చెన్న నవీన్ తదితర స్వాములు పాల్గొన్నారు.

# పలు జంటలను ఆశీర్వదించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి



– ఖమ్మం రూరల్ మండలంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

ఖమ్మం రూరల్: కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శనివారం ఖమ్మం రూరల్ మండలంలో ముమ్మరంగా పర్యటించారు. పలు శుభకార్యాలకు హాజరయ్యారు. సత్యనారాయణపురంలో మామిడి శ్రీను కుమారుడు నాగరాజు– జ్యోత్స్న నవ దంపతులను ఆశీర్వదించారు. ఇంకా తల్లంపాడు, ఆరెంపుల, చింతపల్లి కొండాపురం, వాల్యాతండాల్లో నూతన జంటలను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని దీవించారు. సత్యనారాయణపురంలో కనకంటి లచ్చిరెడ్డి, ఆరెంపులలో బండి జగదీష్ నివాసాలకు వెళ్లి తేనీటి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, రామ్మూర్తి నాయక్, తమ్మినేని నవీన్, కే వీ.చారి, దండ్యాల బాబు, ఏనుగు వెంకట రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, నాగండ్ల శ్రీనివాసరావు, భుజంగ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, ముత్యం చిన్న కృష్ణారావు, తోట వీర భద్రం, అంబటి సుబ్బారావు, ధరావత్ బాబు, మద్ది కిషోర్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కర్లపూడి భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు విస్మారిస్తున్న ఇటుక బట్టీలు

**వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు**
**పుట్టగొడుగుల బట్టీలు జోరుగా సాగుతున్న ఇటుక దందా**
**అసై భూముల్లో బట్టిలు పట్టించుకోని సంబంధిత అధికారులు**
**అడవి సంపాదన కాలి బూడిదఅవుతుంది పట్టిందా...?**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలో నిబంధనాలు విస్మరిస్తున్నాయి. ఇటుక బట్టీలు పుట్టగొడుగుల వెలశాయి. పాదాల రోడ్డు ప్రక్కనే కాబట్టి లు ప్రయాణికు తీవ్ర ఇబ్బందులు గాలికి బద కాటుక వచ్చి కళ్ళలో మట్టి పడడం నిలబడుతున్న పొగతో రెవె-న్యూ శాఖ కాలుష్యాన్ని యంత్రం మండలి అనుమతులు లేకుండా వ్యాపారం. కుంటల నుండి మట్టి వారిస్తున్నారు. కలగుణంగా మార్పు చెందు గృహ నిర్మాణంలో ప్రాముఖ్య పాత్ర వహిస్తుంది. పట్టణాలనుండి పల్లె వరకు విస్తరించి ప్రధాన వనములుగా నిలుస్తుంది. అయితే నేడు వాణిజ్య వ్యాపారంగా మారి బడా బాబుల జేబులను కాసులతో నింపుతోంది. వందలాది బట్టిలు ఏర్పడ్డాయి ఏడాదిలో ప్రతిబట్టిలో దాదాపు రెండు లక్షల నుండి 15 లక్షలు వరకు ఇటికలను కాల్చి ఇష్టానుసారంగా ధర నిర్ణయించి మార్కెట్లో విక్రయిస్తున్నారు. బట్టి వ్యాపారులు వాగుల్లో ఆయిలించాలు విద్యుత్ బట్టీలు నేలకొల్పుతున్నారు అయితే ఇటికబట్టిలు తయారు కొరకు నిబంధన ప్రకారం రెవెన్యూ మైనింగ్ అధికారులు అనుమతులు తీసుకొని పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. ఎక్కడబడితే అక్కడ అక్రమంగా ఇటుక వాడడం విశేషం ఇంత భట్టిలను ఏర్పాటు చేస్తూ. పంట పొలాల్లో అక్రమంగా ఇటుక బట్టీల వ్యాపారం అక్రమంగా ఇటుకలు తయారు కోసం మట్టి తరలిస్తూ సాగిస్తున్నారు. అంతేకాకుండా రహస్యంగా కొంతమంది ప్రభుత్వ భూముల్లో కూడా ఇటికబట్టిలను.లిపండెట్లో సడే మియా అన్న చందంగా ఇటుక బట్టీల వ్యాపారులు అక్రమంగా చెరువుల నుండి మట్టి దోపిడీ దారిలో తరలించి తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నరూ. బొగ్గులు నిల్వ చేసుకోవడం పరిపాటిగా మారింది అటవీ కాల పను సైతం అటవీ అధికారులకు తెలియకుండా రహస్యంగా అడవిలో ఉన్న కట్టెలను రాత్రికి రాత్రే భట్టిల వద్దకు తరలించడం విశేషం ముఖ్యంగా అటవీ సంపాదన ఖాళీ అవుతుంది సంబంధిత శాఖ అధికారులు తెలియడం లేదా అనే ప్రశ్నలు ఉత్పనమవుతున్నాయి.ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా నిర్వహిస్తున్న వ్యాపారి పై చర్యలు తీసుకోవాలని. అక్రమ వ్యాపారానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా ఎలాంటి అనుమ-తులు లేకుండా ఇష్టానుసారంగా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోవాలని, బట్టీల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అట సంపదను సైతం కాపాడాల్సిన ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్బిఐటి విద్యార్థుల ప్రభంజనం



ఖమ్మం వాస్తవ తెలంగాణ :జె.ఎన్.టి.యు. స్పార్క్ లో యస్.బి.ఐ.టి. విద్యార్థుల ప్రభంజనం వినూత్న ఆలోచనలకు ఆహ్వానం పలుకుతూ జె.ఎన్.టి.యు. విశ్వ విద్యాలయయం స్పార్క్ పేరుతో రాష్ట్రంలోని అనుభంద కళాశాల విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరగా, స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల అగ్రగామిగా నిలిచిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా రాష్ట్రం నుండి 63 దరఖాస్తులు ఎంపిక అవ్వగా కేవలం యస్.బి.ఐ.టి. నుండి 8 ఎంపిక అయి రాష్ట్రం లోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణం అని వారు తెలిపారు. ఇన్నోవేషన్ మరియు ఇన్కు బేషన్ సెల్ ఆరంభించిన కొద్ది రోజులలోనే ఈ ఘనత సాధించడం హర్షించ దగ్గ విషయం అని వారు అభిప్రాయ పడ్డారు.జె.ఎన్.టి.యు. టి.బి.ఐ. మరియు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం సంయుక్తంగా నిర్వహించిన స్పార్క్ 1.0 తమ విద్యార్థులు ప్రతిభను కనపరచడం గర్వించ దగ్గ విషయంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఆధునిక సమాజంలో నూతన ఆలోచనల ద్వారానే పురోగభివృద్ధి చెందుతామని, మార-ుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనుషుల ఆలోచనలు కూడా మారాలని వారు అభిప్రాయపడ్డారు.నూతన ఒరవడిని అంచనా వేస్తూ విద్యార్థుల ఆలోచనా విధానాన్ని ఒక కార్యరూపాన్ని అందించే ఆలోచనతో జె.ఎన్.టి.యు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్టార్ట్లో 8 క్రొత్త ఆలోచనలతో తమ కళాశాల రాష్ట్రంలో అగ్రగామిగా నిలవడం తమపై మరింత భాధ్యతను నిలిపాయని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్కుమార్ అభిప్రాయపడ్డారు. "ఆటోమేటెడ్ మెంటల్ హెల్త్ ఐడింటిఫికేషన్ సిస్టమ్", "హుమిడిటీ బేస్ డ్ రైస్ గైన్ కలర్ డిటెక్షన్ ప్రొడక్ట్", "క్రాప్ అండ్ సాయిల్ మేనే-జ్మెంట్ ఫర్ యీల్డ్ ప్రెడిక్షన్" వంటి మరిన్ని సమాజ అభివృద్ధికి దోహద పడే వినూత్న ఆలోచనలు తమ విద్యార్థుల మదిలో నుండి రావడం హర్ష-నీయమని అభిప్రాయ పడ్డారు. గత వారంలోనే తెలంగాణా టాస్క్ సి.ఈ. ఒ. శ్రీకాంత్ సిన్హ ద్వారా ఆరంభించిన ఇన్నోవేషన్ మరియు ఇన్కుబేషన్ సెల్ అతి తక్కువ సమయంలోనే రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం పట్ల ఆ విభాగపు ఇన్చార్జ్ డా॥ యన్. శ్రీనివాసరావు, డా॥ స్ఫూర్తి, డా॥ మెర్లిన్ లిండా మరియు డా॥ సుధీర్ రెడ్డి లను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా౹౹ కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా॥ జె. రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడ లో ఫ్రెండ్స్ మండి గ్రాండ్ ఓపెనింగ్ చేసిన స్థానిక నాయకులు










**అనుభవమై వంట మాస్టర్స్ తో ఎన్నో రకాల బిర్యానీ వంటకాలు పలు రకాల డిష్ లతో రుచికరమైన వంటకాలు , జొమాటో స్విగ్గి లద్వారా డోర్ డెలివరీ సౌకర్యం**

అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్ పూర్ మండలం బీరం గూడా రాఘవేంద్ర కాలనీ విశాల్ మాట్ ఎదురుగా ఎమ్ ఎస్ ప్రైడ్ ఫస్ట్ ఫ్లోర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ మండి గ్రాండ్ ఏ33 ని ఓపెనింగ్ చేసిన స్థానిక నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ్మా గౌడ్, మరియు నాయకులు నిర్వహకులు యువత స్వయం ఉపాధితో ముందడుగు వేస్తు పలువురికి యువకులకు ఉపాధి చూపిస్తూ ఆదర్శంగా నిలిచి రుచికరమైన వంటకాలతో సుందరమైన భవంతిలో అనుభవమై వంట మాస్టర్స్ తో ఎన్నో రకాల బిర్యానీ వంటకాలు పలు రకాల డిష్ లతో రుచికరమైన వంటకాలు అందిస్తున్నారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ జొమాటో స్విగ్గి లద్వారా డోర్ డెలివరీ సౌకర్యం కూడా కలదని మరియు పలు శుభకార్యలకు ఆర్డర్ పై డోర్ డెలివరీ అందించబడుతుందని నిర్వహకులు తెలిపారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ :8008123222,8686279958

# వైసీపీ కార్యాలయంలో మైనారిటీల సమావేశం

ఫోటో రైటప్: మాట్లాడుతున్న రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్ .

వాస్తవ తెలంగాణ గూడూరు :గూడూరు: గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త శాసన మండలి సభ్యులు మేరిగ మురళీధర్ గారి ఆధ్వర్యంలో గూడూరు పట్టణ స్థాయి మైనారిటీల సమావేశం కొరకు శనివారం ఉదయం సనత్ నగర్ లోని పార్టీ కార్యాలయం నందు మైనారిటి నాయకులు హాజరై చర్చించు కున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి వైసీపీ వెంటే ముస్లిం మైనారిటీ లు నడిచారని ఇప్పుడు కూడా మైనారిటీలు 95 శాతం జగనన్న వెంటే వున్నారని అన్నారు అలాగే గూడూరులో మునిసిపల్ పరిధి లో జరిగే మైనారిటీ సమావేశం కోసం చర్చించుకోవడం జరిగిందని దానికి సంబంధించిన తేదీ ని త్వరలో ప్రకటిస్తామని తెలియజేసారు ఇప్పటి వరకు అన్ని రాజకీయ పార్టీల కంటే ఎక్కువ అసెంబ్లీ స్థానాలు మైనారిటీలకు కేటాయించడం అదే విధంగా కర్నూల్ నుండి పార్లమెంట్ అభ్యర్థిగా ఐఏఎస్ ఇంతియాజ్




అహ్మద్ ను కేటాయించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్,జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్,జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, పట్టణ అధ్యక్షుడు జహీర్,సీనియర్ నాయకులూ అల్తాఫ్,బాబు,మస్తాన్,కరీముల్లా,షఫీ తదితరులు పాల్గొన్నారు.

# విరుపాక్షి గెలుపు ఆలూరు నియోజకవర్గం ప్రగతికి మలుపు.

**ఆలూరు నియోజకవర్గ వైసిపిసమన్వయకర్త బుసినే విరుపాక్షి కి ఘన స్వాగతం పలికిన హాలహర్వి మండలంవైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు.**

ఆలూరు మార్చి 02 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు నియోజకవర్గం పరిధిలోని హాలహర్వి మండలం కొక్కర్ చెడు. బేవిన్ హాల్. శ్రీధర్ హాల్. మల్లికార్జున పల్లి గ్రామల లో గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలసి పర్యటించారు ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గ్రామ సీమల రూపు రేఖలు మార్చిన ఘన చరిత్ర తమ ప్రభుత్వ సొంతమన్నారు దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించి వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే తీసుకువచ్చామన్న ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ బుసినే విరుపాక్షి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా చెప్పని పనులను కూడా చేసి చూపించామన్న విరుపాక్షి గ్రామాలలో పలురకాల భూ సమస్యలు పరిష్కరించి, అర్హత గల వారికి ఆయా భూములపై సర్వ హక్కులు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి. విరుపాక్షి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి, మీ ఇంటి బిడ్డగా భావించి నాకు మీ ఆశీస్సులు అందించాలని కోరిన ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి రాబోయే 50 రోజులు చాలా కీలకం ప్రతి మండలంలో కూడా ప్రతి గ్రామ సచివాలయంలో కూడా మేం సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమానికి



వేగవంతంగా పూర్తి చేసి రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హాలహర్వి మండల కన్వీనర్ రామిరెడ్డి కోకన్వీనర్ మల్లికార్జున. ఎంపీపీ వైస్ ఎంపీపీ నాగేష్. ఎంపీటీసీలు. సర్పంచ్ లు జె సి ఎస్ కన్వీనర్లు సచివాలయ కన్వీనర్లు గృహసారుదులు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు

# 84 లక్ష రూపాయలు తో గూడూర మండలంలో అభివృద్ధి పనులు జడ్పిటిసి యామిని వెల్లడి

గూడూరు , వాస్తవ తెలంగాణ : మేజర్ న్యూస్. 20 22 నుంచి 20 24 వరకు సుమారు రెండున్నర సంవత్సర కాలంలో. జిల్లా పరిషత్ 84 లక్షల రూపాయలతో గూడూరు మండలంలో పలు అభివృద్ధి పనులను చేసినట్లు గూడూరు జడ్పిటిసి సభ్యురాలు యామిని పేర్కొన్నారు. శనివారం పురపాలక సంఘంలోని నెలటూరు జడ్పిటిసి యామిని నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ సౌజన్యంతో 84 లక్షల మంజూరు చేయడం జరిగింది అన్నారు .20 22 సంవత్సరానికి గాను ఈ నిధులతో మండలంలోని మిఠాత్మకూరు సీసీ రోడ్డు నిర్మాణానికి 4 లక్షలు. తిప్పవరప్పాడు సీసీ రోడ్డు నిర్మాణానికి 4 లక్షలు. పగడాల పల్లి సిసి రోడ్డు నిర్మాణానికి 4 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.. 2023 ఆర్థిక సంవత్సరానికి పగడాలపల్లి సిసి నిర్మాణానికి మూడు లక్షలు. నేర్నూరు సిసి రోడ్డు నిర్మాణానికి 2 లక్షలు. నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 12 పంచాయతీలకు 12 .చేతి పంపులను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు ఒక్క లక్ష రూపా-యలు మేరా ఖర్చు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. 2024 సంవత్సరానికి గాను సీసీ రోడ్డు నిర్మాణానికి 30 లక్షల రూపాయలతో ప్రతిపాదన పంపడం జరిగిందన్నారు. వైయస్ జగన్ అన్న సేవా సమితి అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఈ నిధులే కాకుండాఎమ్మెల్యే .ఎమ్మెల్సీ .ఎంపి మండల పరిషత్ నిధుల ద్వారా మండలాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం లక్షలాది రూ-పాయలను ఖర్చు చేయడం జరిగిందన్నారు. గాంధీజీ కన్న కలలు



గ్రామ స్వరాజ్ స్థాపన కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రణాళికను రూపొందించి ఆ దిశగా గ్రామాల అభివృద్ధికి తోడ్పడడం జరిగిందన్నారు. పార్టీలు చిన్న చిన్న మనస్పర్థిలో ఉన్నప్పటికీ తామంతా జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకే పార్టీకి అంకితభావంతో పనిచేసే పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు తామంతా జగనన్న కుటుంబ సభ్యులని పార్టీకి విధేయులుగా ఉండి మండలంలో పదివేలకు పైగా మెజార్టీని సాధించే దిశగా కష్టించి పనిచేసే పార్టీ విజయానికి దోహదపడతామన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉ ప ఎంపీపీ శ్రీనివాసరెడ్డి విందు ఎంపీటీసీ సభ్యులు వెంకటరెడ్డి సర్పంచ్ గోపాల్. వైసిపి నాయకులు కోటేశ్వరరావు పెంచలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాటంబేడు శివ కుమార్ జన్మదిన వేడుక

**వేడుకలలో పాల్గొన్న స్థానిక యువత**

గూడూరు, వాస్తవ తెలంగాణ :తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ వాటంబేడు శివకుమార్ జన్మదిన వేడుకలు ఇందిరమ్మ కాలనీలోని ఆయన నివాసంలో స్థానిక యువత మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పైగాల శంకర్, గట్టుపల్లి రత్న కుమార్, తోట సుబ్బారావు, ఎం.శివ, వెంకటేశ్వరులనాయుడు, వెంకటేశ్వర్లు ఆచారి, కాలే బాబు, కాలే వేంకటేశ్వర్లు, తిరుమలేష్, ప్రసాద్, కాలే వెంకీ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిజానికే వన్నె తెచ్చిన డాక్టర్ బంటు కృష్ణ

**జర్నలిజంలో బంగారు పతకాన్ని సాధించడం అభినందనీయం**

సూర్యాపేట టౌన్, మార్చ్ 02( వాస్తవ తెలంగాణ న్యూస్ ) : టీయూడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత డాక్టర్ బంటు కృష్ణ ఇటీవల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజంలో పిహెచ్ డి పూర్తైన సందర్భంగా గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ చేతుల మీదుగా బంగారు పథకాన్ని అందుకోవడం అభినందనీయమని టి యు డబ్ల్యూ జె ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో టి యు డబ్ల్యూ జె ఐజేయు, సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ కృష్ణకు పూలే బొకేలు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని పట్టు వదలని విక్రమార్కుడిలా, సీనియర్ జర్నలిస్టు గా మూడు దశాబ్దాలుగా పైగా జర్నలిజం రంగం లో రాణిస్తూ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పూర్తి చేయడం ఎంతో గర్వకారణమని తెలిపారు. జర్నలిజాన్నే ఒక వృత్తిగా భావిస్తూ, అనేక జాతీయ, అంతర్జాతీయ కథనాలు రాస్తూ సమాజాన్ని జాగృతం చేయడం లో ఎంతో శ్లాఘనీ-యమని చెప్పారు. ఇటీవల జర్నలిస్టుల సమస్యల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్ట్ ల సమస్యల పై ప్రస్తావిస్తూ జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాల సమస్య కూడా పరిష్కారం అవుతుందని పేర్కొన్న సంగతి గుర్తు చేశారు. తోటి సహచర జర్నలిస్టులకు బంటు కృష్ణ ఆదర్శప్రాయులని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో టీయూడబ్ల్యు ఐజేయు



నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టు మిక్కిలినేని శ్రీనివాసరావు, ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ్ కుమార్, టిఎస్ జేపి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి, టి యు డబ్ల్యూ జె ఐజేయు సీనియర్ జర్నలిస్ట్ లు సుంకర బోయిన వెంకటయ్య, కొండా శ్రీనివాసరావు, ఏబియన్ మల్లేష్,కందుల నాగరాజు, ఉయ్యాల నర్సయ్య, గోపన బోయిన రవి, కొండ్లె కృష్ణయ్య ,వాసా చంద్ర శేఖర్, అమృ నాయక్, రవి, రమేష్, వేల్పుల ప్రవీణ్, రామచంద్ర రాజు, జహీర్, బాలు, ప్రభాకర్, శంకర్, అనీల్, శంకర్, లక్ష్మణ్, సుమన్, రాము,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనను సన్మానించిన అందరికీ పేరుపేరునా బంటు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి మోతే మండల విలేకరులు పల్లెల లక్ష్మణ్ ఆధ్వర్యంలో డాక్టర్ బంటు కృష్ణను సన్మానించారు.

# జాతీయ లోక్ అదాలత్ తేది మార్పు



చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ : మార్చి 9 తేదీన జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్ 16 వ తేదికి మార్చినట్లు జూనియర్ సివిల్ జడ్జి సి.మధు బాబు తెలిపారు. చింతలపూడి కోర్టు మరియు జిల్లాలో వున్న అన్ని కోర్టులలో 16 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సి.మధు బాబు తెలిపారు.గురువారం జూనియర్ సివిల్ జడ్జి మధు బాబు మీడియాతో మాట్లాడుతూ 16వ తేది న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడు క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంక్ బకాయి కేసులు, మనోవర్తి కేసులు, గృహహింస కేసులు, ప్రామిసరి నోటు కేసులు, భూమి తగాదా కేసులు రాజీ చేసుకోవచ్చని తెలిపారు .అలాగే ప్రీ లిటిగేషన్ కేసులు గా బ్యాంక్ బకాయి కేసులు మరియు టెలిఫోన్ బకాయి కేసులు రాజీ చేసుకోవాలని కాక్షిధారులకు పత్రికా ముఖంగా తెలియ చేస్తున్నారు, చిన్న చిన్న రాజీ పడు కేసులతో కోర్టులలో కేసుల పెండింగ్ ఎక్కువ అవుతున్నదని, కేసులు రాజీ చేసుకొనుట వల్ల కోర్టులలో కేసుల భారాన్ని తగ్గించ వచ్చని, జాతీయ లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకొనుట వల్ల ఇరు పక్షాలు గెలిచినట్లు అని, లోక్ అదాలత్ రాజీయే రాజమార్గమని, కోర్టులలో కేసులు పెండింగ్ వున్న కక్షిధారులు మార్చి నెల తొమ్మిదవ జరుగు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని, జాతీయ లోక్ అదాలత్ లపై పోలీసులు, పార లీగల్ వాలంటీర్ లు, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

# నేడే సపోర్ట్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆలూరులోమెగా ఉచిత సమగ్ర కంటి పరీక్ష లు.నియోజకవర్గ ప్రజల ఆరోగ్య క్షేమమే నా ధ్యేయం. బెంగళూరు కిషోర్.

ఆలూరు మార్చి 02 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు పట్టణం లోనే కంటి పరీక్ష శిబిర%శీ%. ఉచితంగా కంప్యూటరైజ్డ్ పరీక్షలు. బెంగళూరు కిషోర్ ప్రారంభించనున్నారు.సపోర్ట్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎల్. వి. ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని 03-03-2024 ఆదివారం ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకుహౌశ్రీ వాసవి కళ్యాణ మండపం, ఆదోని- రోడ్, ఆలూరు నందు పేద బడుగు బలహీన వర్గాల కంటి చూపు కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత కంటి పరీక్షలతో పేదలకు ఎంతో సాంత్వన చేకూరుతోంది. పేదలకు మెరుగైన వైద్యహౌసేవలందించడమే లక్ష్యంగా బెంగళూరు కిషోర్హౌ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం అన్నారు. కావున ప్రతి ఒక్కరూ కంటి సమస్యతో బాధపడుతున్న వారు రండి చీకటి జీవితాల్లో వెలుగులు నింపుకొని సుఖ సంతోషాలతో నిండు నూరేళు జీవించాలని ఆయన ఆలూరు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఆలూరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కావున ఆలూరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేసుకోవడానికి స్తోమత లేక ఇంటి దగ్గరే ఉండి బాధ పడుతున్న వారు తక్షణమే మూడో తారీకు జరిగే ఉచిత సమగ్ర కంటి పరీక్షలలో పాల్గొని ఆరోగ్యవంతులు కావాలని కోరుతున్నామన్నారు.



కార్యక్రమంలో సపోర్ట్ ఫర్ సొసైటీ అధ్యక్షులు బెంగళూరు కిషోర్ ఆలూరు సర్పంచ్ అరుణా దేవి తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభకు వన్నె తెచ్చిన నాయకుడు దూదిల్ల శ్రీపాదరావు

**సర్పంచ్ నుండి స్పీకర్ గా ఎదిగిన మహానేత.**
**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.**

సూర్యాపేట టౌన్, మార్చ్ 02 (వాస్తవ తెలంగాణ న్యూస్) :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దూదిళ్ళ శ్రీపాదరావు. జయంతి వేడుకలను కలెక్టర్ కాన్ఫిరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్.పి. రాజేష్ మీనా తో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీపాద రావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారని , తన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికై తదుపరి మహాదేవాపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైనారని అన్నారు. 1984 ఎన్నికలలో మొదటి సారి మంథని నుండి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రావు ప్రజల మన్ననలు ఎన్నో పొందారని అన్నారు. శాసన సభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవిని అధిష్టించి ఆ పదవికి ఎంతో వన్నె తెచ్చారనీ ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడినారు. ఒక ప్రక్క స్పీకర్ గా విధులు నిర్వహిస్తూ తన మంథని నియోజకవర్గ అభివృద్ధిని అన్ని రంగాలలో ముందు ఉంచారని పేర్కొన్నారు.1994 లో ఓటమి చెందినప్పటికీ అయినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ




ఎన్నో సేవలు అందించడం 1999 ఏప్రియల్ 13 న మహాదేవపూర్ మండలం అన్నారం వెళ్లి వచ్చే అటవీ మార్గంలో ఆయన మృత్యువు నక్సల్స్ రూపంలో విగత జీవిని చేసిందని ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపి వేసిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.అదికారులు మహనీయుని గురించి క్రింది స్థాయి సిబ్బందికి కూడ తేలపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో %గ్గా జజూా% వి వి అప్పారావు, %ఐ=ఙూ ాణ% మధుసూదన్ రాజు, %ఙ్ఎశీ% శంకర్, %ఐవశీ% ఆశోక్, జియం ఇండస్ట్రిస్ సితారాం, డియస్ఓ మోహన్ బాబు, %చీ+ూ% జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి చిత్రీకరణకు వచ్చిన ఫొటోగ్రాఫర్ల బృందాన్ని నిర్బంధించి వారిపై దాడి.

విశాఖపట్నం జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :పెళ్లి చిత్రీకరణకు వచ్చిన ఫొటోగ్రాఫర్ల బృందాన్ని నిర్బంధించి వారిపై దాడి చేయడంతో పాటు వీడియోలను బలవంతంగా తీసుకున్న ఘటన పెందుర్తిలో నిన్న అర్ధరాత్రి చోటు చేసుకుంది. బాధితుల తరఫున ఫొటోగ్రాఫర్ల ప్రతినిధి దీపక్, పెందుర్తి సీఐ లొడ్డు రామకృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జీవీఎంసీ మాజీ కార్పొరేటర్, విశాఖ గ్రామీణ జిల్లా వైకాపా మాజీ అధ్యక్షుడు, వైకాపా బహిష్కృత నేత శరగడం చినఅప్పలనాయుడు కుమారుడి వివాహం గురువారం రాత్రి జరిగింది. ఈ పెళ్లి ఘట్టాన్ని చిత్రీకరించేందుకు హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన 'జీరో గ్రావిటీ' అనే ఫొటోగ్రఫీ సంస్థకు చెందిన అయిదుగురు ఫొటోగ్రాఫర్ల బృందం పెందుర్తి వచ్చారు. పెళ్లి చిత్రీకరణ అనంతరం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో వీడియోలు ఇవ్వాలని పెళ్లి కుమారుడి బంధువు చైతన్య అడిగాడు. అందుకు ఫొటోగ్రాఫర్లు నిరాకరించడంతో చైతన్య, అతడి స్నేహితులు ఫొటోగ్రాఫర్లు భానుమురళి కీర్తన్లను పెళ్లి మండపం వెనుకకు తీసుకెళ్లి కర్రలతో కొట్టారు. వారి నుంచి కెమెరాలు, చరవాణులు లాక్కొని కారులో నగరంలోని ఆంధ్రా యూనివర్సిటీలోని సమత బ్లాక్ తీసుకెళ్లి నిర్బంధించారు. వారి వద్ద నుంచి వీడియోలను తమ ల్యాప్‌టాప్ లోకి డౌన్లోడ్ చేసుకున్నారు. వీరితో పాటు వచ్చిన ఫొటోగ్రాఫర్లు సతీష్(32), నిఖిల్(23), సాయికిరణ్ (23)లను పెందుర్తిలోనే ఒక గదిలో నిర్బంధించారు. జరిగిన ఘటనను ఎవరికీ చెప్పవద్దని, పోలీసులకు ఫిర్యాదు చేయవద్దని హెచ్చరించారు. విషయం బయటకు తెలిస్తే స్థానికులతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, మానభంగం కేసులు పెట్టిస్తామని బెదిరించి వదిలేశారు. బాధితులు జరిగిన ఘటనను హైదరాబాద్ లోని తమ సంస్థ య-జమానులకు తెలియజేశారు. వారి సూచనల మేరకు పెందుర్తి పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

# నివాస ప్రాంతాల సమీపంలో ఉండే మద్యం దుకాణాల వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు

వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి):అల్వాల్ సర్కిల్ లోని పలు ప్రాంతాల్లో మహిళలు,పిల్లలు నివాస ప్రాంతాలకు సమీపంలో ఉండే మద్యం దుకాణాల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొన్ని షాపులు నిబంధనలను ఉల్లంఘించడం,డబల్ పర్మిట్ రూమ్స్ వల్ల పరిస్థితి మరింత దుర్భరంగా మారుతోంది.మద్యం దుకాణాలు చుట్టూ మందుబాబులు నిత్యం తిరుగుతుండటంతో మహిళలు,పిల్లలు వీధుల్లో వెళ్ళేందుకు భయందోళనకు గురైతున్నారు.ఇలాంటి మద్యం దుకాణలో టాయిలెట్ సదుపాయం కూడా ఉండటం లేదు.దీంతో మందుబాబులు బహిరంగ ప్రదేశాల్లో మూ-త్రవిసర్జన చేస్తుండటం వల్ల వాసన, అసహ్యాకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ఎక్సైజ్ శాఖ అధికారులు డబల్ పర్మిట్ రూమ్స్ ను పరిశీలించి షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి.నిబంధనల ప్రకారం టాయిలెట్ సదుపాయాలు కల్పించేలా చూడాలి.రాష్ట్రంలో మహిళలు, పిల్లలు సురక్షిత వాతావరణం లో నివసించేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కేవలం పర్మిట్ సిస్టమ్‌ను అమలు చేయడమే కాకుండా, మహిళలు,పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని పి .పద్మిని స్టేట్ ఎస్సి మోర్చా సోషల్ మీడియా ఇంచార్జ్ తెలిపారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028